303706

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA • MADRAS



ఆంధ్రపత్రిక

పండిత డి. గోపాలాచార్యులవారి
రక్తశోధక రక్తవృద్ధికి
చ్యవనప్రాశన దగ్గులకు
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదధామం (ప్రై.) లిమిటెడ్
100, జి.ఎన్.రోడ్, మదరాసు-17

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 25—1—1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 291 6 పుటలు 12 పైసలు

భారత్‌నుంచి పాక్ హైకమిషన్ కార్యదర్శి ఇక్బాల్ రాథోడ్ బహిష్కరణ

48 గంటలలోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఉత్తర్వు

కాశ్మీర్‌లో గూఢచారి చర్యల నిర్వహణ, అలీఫతా సంస్థతో సంబంధంపై చర్య

న్యూఢిల్లీ, జనవరి 24:

జమ్మూ, కాశ్మీర్‌లో అజ్ఞాతంగావున్న అలీఫతా సంస్థ కార్యకలాపాల నిర్వహణలో ప్రముఖపాత్ర నిర్వహిస్తున్నందుకు ఇక్కడి పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయంలోని ప్రథమ కార్యదర్శి శ్రీ జఫార్ ఇక్బాల్ రాథోడ్‌ను దేశం విడిచి వెళ్లిపోవలసిందిగా భారత ప్రభుత్వం నేడు ఆదేశించిందని అధికారయుతంగా ప్రకటించబడింది.

"ఎలచ్చను పాప'గండాలు' ప్రారంభం అయ్యాయి!
'కాజావాలిట్' లో నలుగురు డాక్టర్లిని ఎక్కువ వెయ్యండి!"

శ్రీ రాథోడ్‌ను అవాంఛనీయుడైన వ్యక్తిగా ప్రకటించి, 48 గంటలలో భారత్ విడిచి వెళ్లిపోవలసిందిగా ఆదేశించారు.

రాథోడ్‌ను బహిష్కరించే ఉత్తర్వును భారత విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. కైలాసపతి నేడు ఉదయం పాకిస్తాన్ హైకమీషనర్ అధికారి శ్రీ మెహది మహమూద్‌కు అందజేశారు.

జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రంలోని కొన్ని సంఘటనలపై దర్యాప్తు జరిపిన ఫలితంగా, పాకిస్తాన్ హైకమీషనర్ కార్యాలయంలోని ప్రథమ కార్యదర్శి శ్రీ ఇక్బాల్ రాథోడ్ జమ్మూ కాశ్మీర్‌లో విద్రోహం, గూఢచార చర్యలు, ఇతర చోట్ల వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే అజ్ఞాత సంస్థ అలీఫతా కార్యకలాపాల నిర్వహణలో ప్రముఖంగా దోహదం కల్పించుకుంటున్నట్టు ధృవ పడిందని కేంద్ర ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

ఆ విధంగా శ్రీ రాథోడ్ ప్రవర్తన దవుత్య కార్యాలయాల సభ్యుల కార్యకలాపాలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నదని, అందువల్ల భారత్ ప్రభుత్వం ఆయనను అవాంఛనీయ వ్యక్తిగా ప్రకటించి, 48 గంటలలో భారత్ విడిచి వెళ్లిపోవాలని కోరుతున్నదని ఆ ప్రకటన తెలిపింది.

శ్రీ రాథోడ్ గత సంవత్సరం అక్టోబర్‌లో భారత్ వచ్చారు. ఆయన ప్యూరర్ట్స్‌లో అలీఫతా సభ్యులతో సరంతరంగా సంబంధాలు పెట్టుకుని వున్నట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

అలీఫతా కాశ్మీర్‌ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌ను, ఆయన మంత్రివర్గ సహచరులను హత్య చేయడానికి కుట్ర పన్నినదని అధికార వర్గాలవారన్నారు. కాశ్మీర్ పోలీసులు గతవారం ఈ కుట్రను విచ్ఛిన్నం చేశారు. పరిణులు కాశ్మీర్ లోయ అంతా విస్తృతంగా దాడులు జరిపి, ముఠా నాయకులు, తదితరులు చాలా మందినిఅరెస్టు చేశారు.

అలీఫతా ప్రధాన కార్యాలయం సమీపంలో పితొట్టబడిన పాకిస్తానీ గుర్తులు కల చేతిబాంబులు వివిధ నేరాలకు సంబంధించిన పత్రాలు దొరికినవని శ్రీనగర్ నుంచి అందిన తాజా వార్తలు సూచిస్తున్నవి.

భారత సాయుధ సేనల సంబంధం, వీరి, సైనిక స్థావరాలకు సంబంధించిన కీలకమైన సమాచారాన్ని ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ కార్యాలయానికి అజ్ఞాత ముఠా పంపుతున్నట్టు ధృవ పడే పత్రాలు కూడా రాష్ట్ర పోలీసు అధికారులకు దొరికినట్టు తెలుస్తున్నది.

కోయంబత్తూరు నుంచి సుబ్రహ్మణ్యం పోటీ

తమిళనాడులో కొత్త కాంగ్రెస్ అభ్యర్థులు

మద్రాసు, జనవరి 24: రాష్ట్ర మధ్యంతర ఎన్నికలలో కోయంబత్తూరు పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి తాను పోటీ చేయగలనని కొత్త కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

తమిళనాడు నుంచి పోటీ చేసే తమ అభ్యర్థుల ప్రథమ జాబితాను ఆయన విడుదల చేశారు. నియోజక వర్గాల అభ్యర్థుల జాబితాను ఆయన ప్రకటిస్తూ, రాష్ట్రంలో 12 నుంచి 15 కార్లమెంటరీ స్థానాలకు తమపార్టీ పోటీచేయ సంకల్పించిందని తెలిపారు.

కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డులో సంప్రతింపుల అనంతరం పోటీ మధ్యంతం ఇక్కడకు తిరిగి వచ్చిన శ్రీ సుబ్రహ్మణ్యం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తమిళనాడులో పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సీట్ల పేటాయింపు విషయంలో నిర్ణయం తీసుకోవడానికి తనకు అధికారం ఇవ్వబడిందని అన్నారు.

ఈ కింది 7 నియోజక వర్గాలలో ఆయా అభ్యర్థులు పోటీ చేస్తారు. కోయంబత్తూరు — శ్రీ సి. సుబ్రహ్మణ్యం.
వెల్లూర్— శ్రీ ఎ. జయరామన్.
చెంగల్పట్— శ్రీ ఒ. వి. అళగేశన్.
కడలూర్ — శ్రీ వన్. రాధాకృష్ణన్.
కరూర్— శ్రీ రనిత్కరమూర్తి.
పుదుకోట్టై— శ్రీ సి. పి. చిదంబరం.
శివగంగ— శ్రీ టి. వి. స్వామినాథన్.

డి. ఎం. కె. నాయకత్వాన గల ఫ్రంట్‌లో సీట్ల కేటాయింపు విషయమై చర్చలలో ప్రతిష్టంభన కొనసాగుతుందని అయితే ఫ్రంట్ లక్ష్యాలలో సామ్యత వారిది లేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఫ్రంట్‌తో తమ పార్టీ కి సంఘర్షణ లేని చోట ఫ్రంట్ సమైక్యంగా వ్యవహరించగలదని ఆశిస్తున్నామని, ఒప్పందం కుదరని చోట్ల సౌహృదయపూర్వక పోటీ దోరణిలో తాము పోటీ చేయగలమని ఫ్రంట్ ఏర్పాటు అయిన సమయంలో వున్న వాతావరణం కొనసాగాలని ఆయన అన్నారు.

రేపు లోక్‌సభకు పోటీ చేసే పురి కొందరు అభ్యర్థుల పేర్లను తాను ప్రకటించగలనని తర్వాత మరికొందరి పేర్లు ప్రకటిస్తానని ఆయన చెప్పారు. శాసనసభకు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఇంకాతమ పార్టీ పరిశీలించలేదని ఆయన అన్నారు.

ఫ్రంట్ నిన్న జరిపిన సమావేశంలో తమను ఆహ్వానించకుండా నిర్ణయాలు తీసుకున్నదని, ఈ పరిస్థితిలో వారు తమకు ఏవిధ ప్రాధాన్యత ఇవ్వడం లేదని స్పష్టమవుతుందని, కనుక తాము స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని తాము అభిప్రాయపడ్డామని ఆయన చెప్పారు.

ఫ్రంట్‌తో ప్రతిష్టంభన పార్లమెంటు సీట్ల ఎన్నికే సాధ్యంచాలన్న విషయంలో మాత్రమే కాదని, తమ పార్టీకి ఫలానా సీటు కేటాయించాలన్న విషయమై కూడా ఏర్పడిందని ఆయన అన్నారు.

త్రివేంద్రం నుంచి కృష్ణమీనన్ పోటీ

కొచ్చిన్, జనవరి 24: తాను త్రివేంద్రం నుంచి మాత్రమే లోక్‌సభకు పోటీ చేయడానికి నిర్ణయించుకున్నానని శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడిక్కడ పునరుద్ఘాటించారు.

సి. పి. ఐ., కొత్త కాంగ్రెసు ఫ్రంట్ ఇస్తామన్న తెల్లచేరి నియోజకవర్గాన్ని ఆయన నిరాకరించారు.

మొదట తాను తెల్లచేరి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనుకున్నానని, కాని సి. పి. ఐ. తన అభ్యర్థిని తెల్లచేరిలో పోటీ పెట్టదలచినట్లు తనకు సమాచారం వచ్చిందని, దీన్ని బట్టి సి. పి. ఐ. వాగ్దానభంగం చేసిందని తాను భావిస్తున్నానని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

తాను సి. పి. ఐ., సి. పి. ఎమ్ నాయకులను కలుసుకుని సంభాషించిన తర్వాతనే పై నిర్ణయానికి వచ్చానని ఆయన అన్నారు.

తమిళనాడులో మరొక ఫ్రంట్

ముద్రాసు, జనవరి 24 : తమిళనాడులో జనతంయంఎస్. ఎస్. పి. తమిళ ఆరసు పార్టీ, యిలర్చి కామన్వెల్త్ పార్టీలు తమ పొత్తు పేట్ల సర్దుబాట్లు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి.

ఈ పార్టీల ప్రతినిధులు నిన్న ప్రదేశ సమావేశం జరిపారు.



గత శుక్రవారం న్యూఢిల్లీకి వచ్చిన టాంజీనియా అధ్యక్షుడు డాక్టర్ జూలియస్ నైరేరేకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విమానాశ్రయంలో స్వాగతం పలికారు.

సాంఘిక న్యాయం సాధనకై రాజ్యాంగ నిబంధనల సవరణ

ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన: ఆస్తిపై గరిష్ఠ పరిమితి విధించడం తమ ఉద్దేశమని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 24:

ఇటీవల న్యాయస్థానం ప్రకటించిన కొన్ని తీర్పులదృష్ట్యా, అనాది మయిన రాజ్యాంగంలోని కొన్ని ఆదేశికసూత్రాల అమలుకు ప్రజల నుండి అధికారం దొందాలని తాను వాంఛిస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ప్రకటించారు.

సాంఘిక న్యాయ సాధన మార్గంలో కలిగే అవరోధాలను అధిగమించడానికి అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయడానికి తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపి కొత్త కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిన అనంతరం శ్రీమతి గాంధి పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ పై విధంగా అన్నారు.

మీ మనసులో వున్న రాజ్యాంగ సవరణ లేమిటని ప్రశ్నించగా, అని ఇప్పుడు చెప్పజాలనని అంటూ పార్లమెంటులోను, బయటకూడా తమ పార్టీ అభిప్రాయాలు చెప్పుకొన్నందర్భాలలో స్పష్టం చేయడం జరిగిందని శ్రీమతి గాంధి అన్నారు. ఉత్తమంగా కార్యక్రమాలు ఏ విధంగా విస్తరించవలసిన విషయం మీరు కనుగొనవలసి వుందని అమె అన్నారు.

ఆస్తి పై ప్రాథమిక హక్కును తొలగించే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని అమలుకు బన్నారా? అని ప్రశ్నించగా ఆ ప్రశ్నే లేదు శ్రీమతి గాంధి జవాబు చెప్పారు. తాను విషయం లోతుకి పోదలచుకోలేదని, ఆస్తి హక్కుకు తాను వ్యతిరేకులం కామని, ఈ హక్కు అనేది మితంగా వుండరాదన్నదే తమ ఉద్దేశం అన్నారు సున్నిష్టమని, ఆస్తి పై గరిష్ఠ పరిమితి వుండాలని తాము అభిప్రాయపడుతున్నామని అమె అన్నారు.

పార్టీ ఎన్నికల ప్రణాళికను విడుదలచేస్తూ శ్రీమతి గాంధి ప్రజల కొక సందేశమిస్తూ గతంలోనో వర్తమానంలోనో, భవిష్యత్తులోని బాధ్యతలను గురించి ప్రజలకు తెలుపుతూ తాను అనుకుంటున్నానని, ప్రజలు ఇచ్చే అధికారంతో ఈ బాధ్యతలు, ఆదర్శాలు తాము నెరవేర్చుతామని అన్నారు.

విస్తృత కార్యక్రమాలకు అనుగుణమైన సవరణలు సమాజాన్ని రూపొందించడంలో తమకు ఇతరులకు, భారత్‌లోను విశ్వ సమాజంలో గల శక్తులతో డి. ఎం. కె. సహకరిస్తుందన్నారు.

దేశంలోని ప్రజలందరు దేశాభిమానులు అన్న విశ్వాసాన్ని కలిగిన పార్టీ అన్నింటిలో డి. ఎం. కె.కు స్నేహ సంబంధాలు ఉంటాయని అ ఎన్నికల ప్రణాళికలో హామీలు ఇచ్చారు.

స్థిరమైన ఎన్నికల ఒప్పందంగా కాక సిద్ధాంతపరమైన, విధానపరమైన పొత్తుగా పేర్కొన్నారు.

ప్రాథమిక హక్కులను నిర్మూలించడం డి. ఎం. కె. లక్ష్యం కాదని స్పష్టం చేయడమ జరిగింది.

పార్టీ ఆర్థిక విధానం, సాంఘిక విధానం [illegible]

(మిగిలిన 3 వ పేజీలో)

ఉస్మానియా ఉపాధ్యాయుని నిరశన దీక్ష

హైదరాబాద్, జనవరి 24: ఉస్మానియా విశ్వవిద్యాలయం సమ్యులను, తమ సమ్యులను పరిష్కరించమని ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసరు డా. రావాడి నారాయణ నేడు విశ్వవిద్యాలయం ఆవరణలో నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు.

విశ్వవిద్యాలయం ఎదుర్కొంటున్న తీవ్ర మయిన ఆర్థిక సంక్షోభం, మధ్యంతర ఎన్నికల దృష్ట్యా పరీక్షలను వాయిదా వేయాలని ఒక వర్గం విద్యార్థులు కోరడం హాస్టళ్లలోని కొంతమంది పంపన్నులు పీజులు చెల్లించక పోవడం, విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం తాము ఈ చర్యకు దిగడానికి దారి తీశాయని ఆయన ప్రకటించారు.

శ్రీ కొండా లక్ష్మణ్, కెప్టెన్ అన్సారీ లోక్‌సభకు పోటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 24 : తెలంగాణ తిరుగుబాటు కాంగ్రెసు పక్షాన లోక్‌సభ ఎన్నికలలో మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సికిందరాబాద్ నుంచి, కెప్టెన్ ఎం. ఎ. అన్సారీ హైదరాబాదునుంచి, మాజీ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి సిద్దిపేటనుంచి పోటీ చేస్తారని తిరుగుబాటు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ నేడిక్కడ ప్రకటించారు. మిగిలిన తెలంగాణా పీఠ్కల అభ్యర్థుల పేర్లు 27వ తేదీన విడుదల చేస్తామనికూడా ఆయన విలేకరులకు చెప్పారు.

ప్రగతిశీలకవిధానాలు అమలుకై కొత్త కాంగ్రెసుకు మద్దతు

పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 24: ప్రగతిశీలకమైన విధానాలను అమలు జరిపే పటిష్టమైన, సుస్థిరమైన ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి తమ పార్టీకి అధికారం యివ్వ నలసిందిగా కొత్త కాంగ్రెసు తమ ఎన్నికల ప్రణాళికలో విజ్ఞప్తి చేసింది.

సామాజికంగా కొనసాగించడానికి, ముందుకు గానుకు తోడవడానికి పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రధాన సూత్ర కార్యక్రమాన్ని పేర్కొన్నారు.

రాజభరణాలవంటి సదుపాయాల రద్దుకు అనవరమైన రాజ్యాంగసవరణలను పార్టీ కోరుతున్నది. ప్రభుత్వ రంగం విస్తరణ కార్యక్రమాన్ని పేర్కొంటూ ప్రయివేటు రంగం తగు పాత్ర నిర్వహించడానికి వీలు కలిగిస్తున్నారు.

అంతర్జాతీయ రంగంలో నిబంధ విధానానికి కట్టుబడి ఉంటామని పై పికి కూటాలకు దూరంగా ఉంటామని ఎన్నికల ప్రణాళికలో స్పష్టం చేశారు.

ప్రగతిశీలక కార్యక్రమాలకు కట్టుబడిన ప్రభుత్వం పై కార్యక్రమాల అమలుకు ఉండాలని దానికి పార్లమెంటులో నిర్దిష్టమైన

(మిగిలిన 3 వ పేజీలో)

కరపత్రాల ప్రచురణకు డీక్లరేషన్

ఎన్నికల అధికారి ప్రకటన

హైదరాబాద్, జనవరి 24: అనుమతి పత్రం (డక్లరేషన్) లేకుండా ఎన్నికల ప్రయోజనాలకోసం పోస్టర్లు, కరపత్రాలు ముద్రించరాదని మద్రాసు రాష్ట్రానికి 6 మాసాల వరకు జైలు, లేక 2 వేల రూపాయలవరకు జరిమానాగాని లేక రెండూగాని విధించబడుతుందని పోస్టర్లు ముద్రించే ముద్రణాలయం పేరు వుండాలి.

ఎన్నికల నిర్వహణాధికారి, అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. కుద్దూసీ ఒక ప్రకటన ప్రకటన చేస్తూ 1951 ప్రజాప్రతినిధుల చట్టంలోని 127 (ఎ) సెక్షన్ కింద పోస్టర్లు, కరపత్రాలు, నుస్కరులను ముద్రించే ప్రతిముద్రణాలయం డిక్లరేషన్ పొందాలని పేర్కొన్నారు.

సక్రమంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరుగడానికి నిలుగా శాసనాలను కట్టుదిట్టంగా అమలు జరుపవలసి వున్నదని, నరుమ్లలను తీసివేయవలసి వున్నదని, అందువల్ల శాసనాల నిబంధనలను ముద్రణాలయాలు, రాజకీయ పార్టీలు ప్రజాధ్యక్షులు తోడుడం నాంచనీయమని భావించి బదిలంగా ఈ పత్రికా ప్రకటన తెలిపింది.

గూడ్సుబండికి ప్రమాదం

హైదరాబాద్, జనవరి 24 : నాంపల్లి - సోలాపూర్ బ్రాంచ్‌లో ఎర్రగడ్డ ఉదయం ఒక డీజిల్ గూడ్సు బండి తాలూకు అయిదు వ్యాగనులు పట్టాలు తప్పినవని, ఒక వ్యాగను లోతు కొట్టబడినదని, తత్ఫలితంగా రైలుబండ్ల సరాసరి రాకపోకలకు అంతరాయం [illegible] కారులు ఎక్కడ చిక్కుకొనెనారు.

మా రజతోత్సవ సందర్భమున
1946 - 1971
మా మిత్రులకూ, మా శ్రేయోభిలాషులకూ
మా అంబికా దర్బారు బట్టల వాడకపుదారులకూ,
మా డిస్ట్రిబ్యూటర్లకూ మా పుత్పత్తుల అమ్మకపు దార్లకూ
మా యీ రజతోత్సవ వేడుకలో పాలు పంచుకోగోర్తున్నాము. మా సంస్థ దిన దినాభివృద్ధి నొందుటకు గాను మాకు మీ రిచ్చిన అత్యంత ప్రోత్సాహమే యీ పుత్సవానకు కారణం.
అంబికా
కెమికల్ పౌడర్స్ (రిజిస్టర్డు)
ప్రో॥ తలపాటి రామచంద్రరావు & కో
అనసూయా భవన్, పవరుపేట.
ఏలూరు W. G. Dt.

ఆంధ్రపత్రిక
గమనిక
రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా జనవరి 26వ తేదీ సంచిక వివిధ వ్యాసాలతో, ఎక్కువ పేజీలతో వెలువడుతుంది. పాఠకులు, ఏజెంట్లు గమనించగలరు.
మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్రజాసమితి అభ్యర్థుల నిరయంలో లాలూచీ వైఖరి

—శ్రీ కొండా లక్ష్మణ్ విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 24: వచ్చే లోక్‌సభ ఎన్నికలకు పోటీ చేసే తెలంగాణా ప్రజాసమితి, అధికార కాంగ్రెసు అభ్యర్థుల జాబితా చూసినట్లయితే ఈ ఉభయుల నధ్య ఢిల్లీలో జరిగిన ఏదో ఒప్పందం ఇంకా కొనసాగుతున్నట్లు బయటపడుతుందని, తెలంగాణా ప్రజలను వంచించే యీ కుట్ర ద్రోహాన్ని గమనించి ప్రజలు అప్రమత్తులై వుండాలని తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ,తెలంగాణా ప్రజాసమితిపై విచారించారు.

ప్రజాసమితియొక్క గోముఖవ్యాఘ్రస్వరూపాన్ని గుర్తించి తెలంగాణాలో పీడిత ప్రజలను ఉద్ధరించడానికి అవతరించిన తెలంగాణా కాంగ్రెసు పెట్టి అభ్యర్థులనే ఈ ఎన్నికలలో నెగ్గించి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రస్థాపనకు దోహదం చేయాలని శ్రీ లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

జంటనగరాలలో అధికార కాంగ్రెసు అభ్యర్థులను పెట్టకపోవడం, ప్రజాసమితి ప్రధానికి సన్నిహితులయిన శ్రీ టి. అంజయ్య, శ్రీ ఎం. ఎం. హాషిమ్‌లను ఈ నియోజక వర్గం నుండి అభ్యర్థులుగా పెట్టి వున్నారాలలో ఉండడం, భమ్మం, సిద్దిపేట, మహబూబ్‌నగర్ స్థానాలకు అధికార కాంగ్రెసుకు చెందిన శ్రీ సురేంద్రరెడ్డి, శ్రీ జి. వెంకటస్వామి, వ్యవస్థా కాంగ్రెసుకు చెందిన శ్రీ జి. రాజారామేశ్వర రావులను ఆయా పార్టీలకు వారి రాజీనామాలు యివ్వకుండానే ప్రజాసమితి వారిని తమ అభ్యర్థులుగా ఎంచుకోవడం అధికార కాంగ్రెసు—ప్రజాసమితి కుట్రమయ బట్టబయలు చేస్తున్నదని శ్రీ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. అంతేగాక స్థానికులు గాని శ్రీ భీష్మదేవ్‌ను నాగర్‌కర్నూలులోనూ, శ్రీ తులసీరామ్‌ను పెద్దపల్లిలోనూ ప్రజాసమితి అభ్యర్థులుగా పెట్టి తద్వారా అధికార కాంగ్రెసు అభ్యర్థుల గెలుపు వకు అవకాశం కల్పించడం గమనార్హమని అన్నారు.

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రత్యేక రాష్ట్ర నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండానే ప్రభుత్వ పక్షంలోరాజీకివచ్చి ఉద్యమం నీళ్ళు గారేట్లు చేశారని శ్రీ లక్ష్మణ్ ఆరోపించారు.

తెలంగాణా ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపణలు చేసేవారు దోచుకుంటున్నవారిలో కలసి మంత్రివర్గంలో సమ భాగస్తులుగా రెండు సార్లు ఏలా ఉండగలిగారన్న ప్రశ్నకు మాజీ మంత్రి శ్రీ లక్ష్మణ్ సూటిగా సమిష్టి కుటుంబ సౌభాగ్యాన్ని ఏకరువు పెట్టారు.

తిరుగుబాటు కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

హైదరాబాద్, జనవరి 24: తెలంగాణా తిరుగుబాటు కాంగ్రెసు పక్షాన లోక్‌సభ ఎన్నికలలో మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సికిందరాబాద్ నుంచి, కెప్టెన్ ఎం. ఎ. అన్సారీ హైదరాబాదునుంచి, మాజీ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి సిద్దిపేటనుంచి పోటీ చేస్తారని తిరుగుబాటు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ నేడిక్కడ ప్రకటించారు. మిగిలిన తెలంగాణా పీఠ్కల అభ్యర్థుల పేర్లు 27వ తేదీన విడుదల చేస్తామనికూడా ఆయన విలేకరులకు చెప్పారు.

బీదల జీవన పరిస్థితి మెరుగుదలకు దీక్షాకంకణం

డి.ఎం.కె. ఎన్నికల ప్రణాళిక విడుదల

మద్రాసు, జనవరి 24 : పేద ప్రజల జీవన పరిస్థితి మెరుగు పరచడానికి కృషి చేస్తామని, సామాజిక న్యాయం సాధించి స్థిరపరచడానికి, సోషలిజంను ఆచరణలో చూపడానికి కృషి చేస్తామని అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కళగం వారు తమ ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు బూనారు.

వ్యక్తి జీవితానికి ఆస్తి హక్కులు మూలాధారమని వాటికి భంగం కలిగించమని పేర్కొన్నారు.

పేట సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రత్యేక సమావేశంలో పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధి ఎన్నికల ప్రణాళికను విడుదల చేశారు.

కేవలం ఉత్పత్తి అధికారం చేయడంవల్ల ఒక ఆశయం పూర్తి కాదన్నారు. అయితే ఆ ఉత్పత్తి నుండి [illegible] నిర్మించడం [illegible] ఎందుకు తెలియదు, ఎవరుగాను తిరిగి [illegible] పర్యటనలు తాము తిరుగుతామన్నారు.

విస్తృత కార్యక్రమాలకు అనుగుణమైన సవరణలు సమాజాన్ని రూపొందించడంలో తమకు ఇతరులకు, భారత్‌లోను విశ్వ సమాజంలో గల శక్తులతో డి. ఎం. కె. సహకరిస్తుందన్నారు.

దేశంలోని ప్రజలందరు దేశాభిమానులు అన్న విశ్వాసాన్ని కలిగిన పార్టీ అన్నింటిలో డి. ఎం. కె.కు స్నేహ సంబంధాలు ఉంటాయని ఆ ఎన్నికల ప్రణాళికలో హామీలు ఇచ్చారు.

స్థిరమైన ఎన్నికల ఒప్పందంగా కాక సిద్ధాంతపరమైన, విధానపరమైన పొత్తుగా పేర్కొన్నారు.

ప్రాథమిక హక్కులను నిర్మూలించడం డి. ఎం. కె. లక్ష్యం కాదని స్పష్టం చేయడం జరిగింది.

పార్టీ ఆర్థిక విధానం, సాంఘిక విధానం [illegible]

(మిగిలిన 3 వ పేజీలో)

అమ్మకము

మిషీన్లు తయారు చేయుటకు మరియు కిడ్నింగ్‌లకు వేలైన అన్ని రకముల 'కాటన్ వస్త్రం' మేము సప్లయి చేయగలము. వివరములకు వ్రాయండి: ఇండియన్ పెక్స్‌టైల్ వేర్లు కంపెనీ, 169, బ్రాడ్ వే, మద్రాసు-1. ఫోన్: 20192.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నోటిఫికేషను

1961 అప్రెంటిస్ చట్టము ప్రకారము రాష్ట్రమునందలి యీ క్రింది కాండ్ట్రాక్టియల్ ప్రొడక్షన్ యూనిట్లందు పూర్తి కాలపు అప్రెంటీసులకు XIV వ అల్ ఇండియా ట్రేడ్ టెస్ట్ తేది 22-3-71 నుండి 26-3-71 వరకు నడుపబడును.

1. హైదరాబాద్
2. నిజామాబాద్
3. విజయనాడ
4. విశాఖపట్నం
5. కాకినాడ
6. అనంతపూరు
7. నెల్లూరు

పైన తెలుపబడిన తేదీలలో, నడుపబడు ట్రేడ్ టెస్టులకు, తమ వద్దగల అర్హతగల అప్రెంటీస్ అందరిని పంపవలసినదిగా పారిశ్రామిక సంస్థ అన్నింటిని కోరడమైనది.

లోగడ ట్రేడ్ టెస్టులందు ఒక దఫా కన్పించిన అప్రెంటీసులు కూడా మరలా టెస్ట్‌కు నిర్ణయింపబడిన ఫీజు రు. 5/— (ప్రభుత్వ ఖజానాలో XXXII మిసెలేనియస్-సివిల్ అండ్ మిలిటరీ డిపార్ట్‌మెంట్ అర్నైజేషన్ [ఎ] లేబర్-అండ్ ఎంప్లాయిమెంట్-3 టిటిఎ అప్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్ డిపార్ట్‌మెంట్-అప్రెంటిస్‌షిప్ ఎగ్జామినేషన్ ఫీజు) అను శీర్షికతో చలానా జారీ చేసి, ఆయా డి.టి.డి.ల ప్రిన్సిపాల్స్‌కు చెల్లించగలిగి పరీక్షకు హాజరగుటకు అనుమతింపబడుదురు.

ఖజానాలో చెల్లించి పొందిన రశీదుతో కలవస్తూ వచ్చువారు, లోగడ నడపబడిన అప్రెంటిస్ ట్రేడ్ టెస్ట్‌కు హాజరైన డి.టి.టి.కి చెందిన ప్రిన్సిపాల్‌కు 15-3-1971 కాటికి లేక అంతకుముందే చేరునట్లు పంపవలెను.

ఇతర వివరములకు, పైన తెలిపిన డి.టి.టి. [ట్రేడ్ టెస్టింగ్ సెంటర్] ప్రిన్సిపాల్‌తో సంప్రదింపవలెను.

[సం] జి. డి. కులేషి,
డైరెక్టర్ అండ్ స్టేట్ అప్రెంటిస్‌షిప్ అడ్వయిజర్, డిపార్ట్‌మెంటు అఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెయినింగ్ ఆంధ్ర ప్రదేశ్, హైదరాబాదు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

ఏలూరు అటవీ డివిజను

అమ్మకపు నోటీసు

ఓకు, వెదురు, యూకలిప్టస్ స్టాంటీ పన్ కూపులమండి అడవి ఫలసాయమును కోసి, ప్రాగుచేసి తీసుకునేందు హక్కులు అమ్మకము తేది 16-2-71 మధ్యాహ్నము 2 గంటల నుంచి కర్నూలు గోదావరి జిల్లా, ఏలూరునందలి డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసునందు ప్రారంభింపబడును.

అమ్మకమునకు సంబంధించిన షరతులు వివరములు, వగైరాలను పని దినములలో, పని వేళలలో ఏలూరు నందలి డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసునుండి పొందగోరదమైనది.

ఎన్. జయరామ్,
డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసరు,
నర్సాపూర్, ఏలూరు.

వైద్యనిపుణుల రాక

చర్మవ్యాధులు, ఆస్తమా నరముల అలసినత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు Dr. R. V. రాజన్ గారు, R. M. P. (Ind S.M.P.) కింది కేంద్రములకు విచ్చేస్తారు. తామర, బొల్లి, తెల్లజిడ్డు, పామాయిలు, నవామేహం, ఆస్తమా దగ్గు, రొమ్ము కానం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు. వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

కార్యక్రమ వివరములు

ప్రతి నెల	నివాస స్థలం
25	వీరాల— ప్రిన్స్ లాడ్జి
26	ఒంగోలు— హోటల్ అబిలాష్ మెయిన్‌రోడ్.
27	నెల్లూరు—శ్రీకోవెలలాడ్జి, జె.జి. వీధి
28	తిరుపతి హోటల్ భీమాస్, [రైల్వే స్టేషన్ దగ్గర]

సంప్రదించేవేళ: ఉ. 8 నుండి సా. 4 వరకు
సంప్రదింపునకు ఫీజు రూ. 3—00.

Karthikeya Vaidya salai,
(PALNI P. O. (Tamil Nadu)

ఖుట్టాయిగూడెం పంచాయితీ సమితి

టెండరు నోటీసు

వి.గో. జిల్లా బుట్టాయిగూడెం పంచాయితీ సమితి ఆశ్రమపాఠశాలలకుగాను పౌష్టికాహార కొనుక్కోవలసి యున్నది. సదరు సరుకులు రాగి, ఇతర మరియు అల్యూమినియం లోహములలో కావలసియున్నది. సదరు సామగ్రి సరఫరా చేయుటకు టెండర్లు కోరడమైనది. టెండరు సారములు ఆఫీసు పనివేళలు దినములలో తేది 28-1-71 నుండి 1-2-71 వరకు రూ 5/— చెల్లించి తీసుకోవలెను. సదరు టెండరులో రు 100/— డిపాజిట్ సమితి సాధారణ నిధులకు జమకట్టి చలాన జతపర్చవలెను. టెండరు 2-2-71 తేది మధ్యాహ్నం గం 3-00 వరకు బుట్టాయిగూడెం పంచాయితీ సమితి ఆఫీసు నందు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారుగాని వారిచే అధికారము పొందిన వారిచేగాని తీసికొనబడును. టెండరును అదేరోజున, టెండరుదారుల సమక్షమున సాయంత్రం 4-00 గంటలకు పంచాయితీ సమితి కార్యాలయములో తెరువబడును. ఏ కారణములు చూపకయే బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరుగాని టెండర్లనిరాకరించుటకు సర్వ హక్కులు కలవు. దీనికి సంబంధించిన వివరములు బుట్టాయిగూడెంసమితి ఆఫీసు పనివేళలయందు తెలుసుకొన వచ్చును. టెండరు ఫారము ఖరీదు తిరిగి రావను యిచ్చబడదు.

(సం.) ఎ. ఆర్. పాల్వతీశం,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
బుట్టాయిగూడెం.

పుస్తకములు

లంచం

మానవ విచిత్ర ప్రవృత్తికి గాక మన్ పనాసానికి తోడ్పడే అత్యుత్తమ ఆధ్యాత్మిక చిరుపత్రిక! ఉచిత్రవతులకు తప్పక వ్రాయండి. పోస్టు బాక్సునెం. 1588, సికింద్రాబాద్-3



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

ఏలూరు అటవీ డివిజను

అమ్మకపు నోటీసు

ఓకు, వెదురు, యూకలిప్టస్ స్టాంటీ పన్ కూపులమండి అడవి ఫలసాయమును కోసి, ప్రాగుచేసి తీసుకునేందు హక్కులు అమ్మకము తేది 16-2-71 మధ్యాహ్నము 2 గంటల నుంచి కర్నూలు గోదావరి జిల్లా, ఏలూరునందలి డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసునందు ప్రారంభింపబడును.

అమ్మకమునకు సంబంధించిన షరతులు వివరములు, వగైరాలను పని దినములలో, పని వేళలలో ఏలూరు నందలి డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసునుండి పొందగోరదమైనది.

ఎన్. జయరామ్,
డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసరు,
నర్సాపూర్, ఏలూరు.

ట్రైయినింగ్

గెడియోలు, టూరిస్టర్కు తయారుచేయుట రిపేరుచేయుటలో పూర్తి శిక్షణ. వివరములకు: స్వంతఅడ్రసుగల 20 పైసల కవరు పంపండి.

British Radio Training Institute
Recognised by Govt.
Eluru road. Vijayawada - 2.

లాటరీలు

తమిళనాడు బంపర్ బహుమతి రు. 65,00,000/— గెలవండి.

10 సీరీస్‌లో 10 టిక్కెట్లు వెల రు. 21—25. ఒకటిక్కెట్టు రు.2—10 125 సీర్లతో 500 టిక్కెట్లు ప్రమాణ తమిళనాడు బంపర్‌సీండికేట్ వారి ఒకటికి రు.11—25. ఎం.ఒ. తో పోస్టు ఆర్డర్ పంపవలెను. Pramila Agency 4, Kuppumuthu Mudali St., Triplicane, Madras-5.

RAJASTHAN STATE LOTTERIES

రోజువారి డ్రా నమోదివివరములు.
డ్రా తేది 22-1-1971

రు. 1000 ప్రైజు నెం.	ఇ165279
రు. 500 ప్రైజు పొందిన 4 నెంబర్లు.	
ఎ. 299265	బి 032883
సి. 277628	డి. 426742

ఇతర సీరీస్‌లోగల ప్రైజు నెంబర్లకు ఒకటికి రు 50 వంతున 20 కన్‌సొలేషన్ ప్రైజులు.

డైరెక్టర్, పాల్ టేలింగ్ & స్టేట్‌లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

సెంట్రల్ పి.డబ్ల్యు.డి.మద్రాస్

విశాఖపట్నం సి. ఎ. పద్ద పబ్లికల్ ఏరియాలు భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెస్సల్స్ లిమిటెడ్ నుండి మెయిన్ లైన్ ద్వారా కొత్తగా నీటిసరఫరా లైను వేయుటకు భారత ప్రెసిడెంటు తరఫున సెంట్రల్ పి. డబ్ల్యు. డి. లో గుర్తింపబడిన కంట్రాక్టర్లనుండి సరియు ఎం. ఇ. ఎస్. (హైదరాబాద్) రైల్వేస్ మరియు రాష్ట్ర పి. డబ్ల్యు. డి. సమాన తరగతులలో రిజిస్ట్రేషన్ అయ్యున్నకంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండరు లేదు టెండర్లను 10—2—1971 సా. 3 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్త్), సెంట్రల్ పి. డబ్ల్యు. డి. బ్లాక్ 1, 1వ అంతస్తు, శాస్త్రీభవన్, 35 పాంట్స్‌రోడ్, నుంగంబాకం, మద్రాస—6 వారికి కోరబడుచున్నవి.

అంచనా విలువ రు. 28,127/—
ధరావతు సొమ్ము రు. 703/—

టెండర్లు అదేరోజు సా. 3-15 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌వారి ఆఫీసు మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్త్) సెంట్రల్ పి. డబ్ల్యు. డి., మద్రాసు—6 నందు తెరిచెదరు.

ధరావతు డబ్బును బ్రాంచి ట్రేజరీ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో జమచేసి చెలానా రశీదును టెండరుకు జతపర్చవలెను లేదా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పూర్తి యిచ్చబడిన ఒక షెడ్యూలు బ్యాంకునుండి డిపాజిట్ లెటర్ రశీదును లేక టెండరుకు జతపరచి సంపవలెను.

టెండరుఫారములను ఈ కార్యాలయము నుండి సరియు అసిస్టెంట్ ఇంజినీర్, పైజాగ్ సెంట్రల్ సబ్ డివిజన్ నెం.1, సెంట్రల్ పి. డబ్ల్యు.డి. లకిలా కాలనీ పైజాగ్—4 నుండి సెట్టు ఒకటికి రు. 5 మరియు సేల్స్‌టాక్స్ 3 శాతం వంతున చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) 8—2—71 సా. 5 గంటల వరకు పొందవచ్చును.

ధరావతు డబ్బు చెల్లించని కంట్రాక్టర్ల యొక్క టెండర్లు నిరాకరించబడును.

కాశ్మీరులో విదేశీయులకు పాక్ సైన్యాధికారుల కుట్ర

ఇటీవల పట్టుబడ్డ ఆల్‌ఫాటా మిసైల్ తాగంరించి జరిపిన దర్యాప్తులో వెల్లడయిన విశేషాలు

శ్రీనగర్, జనవరి 24 : కాశ్మీరులో "ఆల్‌ఫాటా" క్షిపణి మిసైల్ కొనుగోలు చేయటంలో పాకిస్తాన్ సైన్యానికి, బాడవారి శాఖకు చెందిన సీనియర్ అధికారుల సాత్రత ఉన్నదని తెలియవచ్చింది. ఈ మిసైల్ కాశ్మీరు పోలీసుల గత వారంలో స్వాధీనం చేసిన సంగతి పాఠకులకు విదితమే.

పాకిస్తాని సీనియర్ సైనిక గూఢచారి అధికారుల పేర్లు ఇప్పుడు ఇక్కడ తెలియవచ్చినవని డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ముబారక్ షా నిన్న చెప్పారు.

ఇక్కడికి 25 కిలోమీటర్ల దూరంలో బన్నా వద్ద గల పాకిస్తాని మిసైల్ కేంద్ర కార్యాలయాన్ని ఆయన ప్రత్యేక శిక్షణకు పంపించారు.

తమకు దొరికిన రికార్డులు బట్టి పాకిస్తానీ సైన్యానికి చెందిన బ్రిగేడియర్ అస్గర్, కర్నల్ బషిత్, కర్నల్ అల్లాయ్, మేజర్ తుఫాయ్‌లకు ఆల్‌ఫాటా నిర్మాణంతో సంబంధం ఉన్నట్లు తెలుస్తుందని ఆయన అన్నారు. పాకిస్తానీ గూఢచారి శాఖకు చెందిన రదీర్ జోక్యంకూడా ఉన్నదని ఆయన చెప్పారు.

వ్యాఖ్యీత్‌లోని పాకిస్తానీ హైకమీషన్ వారు ఈ మిసైల్ కార్యకలాపాలకు పూర్తి దన్నుతనం నెరపడంతోపాటు కీలక సైనిక ప్రభుత్వ స్థానాలకు సంబంధించిన సంకేత సందేశాలను, మైక్రో ఫిల్మ్‌లను అందుకొంటున్నదని వివరాలతో తెలిపినట్లు.

పోలీసులు ఈ మిసైల్‌కు సంబంధించిన మరి అయిదుగురిని అరెస్టు చేశారని దీనితో ఇంతవరకు 27 మంది అరెస్టు బడిగింపని ఇంకా వుగ్గురు పరారీలో ఉన్నారని ఆయన అన్నారు.

గత నాలుగు రోజుల గాలింపులో దొరికిన ఆయుధసామగ్రిలో పాకిస్తాను ఆయుధ కర్మాగారం ముద్రలు ఉన్న ఏడు గ్రెనేడ్లు, ఒక రివాల్వర్, ఒక స్టెన్ మిషన్, కొన్ని ముఖ్యమయిన పత్రాలు కూడ ఉన్నాయి.

కాశ్మీర్ లోయలో మారుమూల ప్రాంతంలో ఒక చోట వాటా నెలకొల్పిన గెరిల్లా యుద్ధ శిక్షణ కేంద్రాన్నికూడా పోలీసులు కనుగొన్నారని డి. ఐ. జి. చెప్పారు.

జమ్మూ ప్రాంతంలో తమవారి కోసం ఈ మిసైల్ మిత్రులు కాశ్మీహోటల్ అనే పేరు ఒక హోటలునుకూడా నడుపుతున్నదని ఆయన అన్నారు.

ఛిద్రాపాల్ మిసైల్‌కు శ్రీనగర్‌లో ఒక పోటో స్టూడియో ఉన్నదని పోటోలు డెవలప్ చేసి ప్రింట్ చేయడానికి దీనిని ఉపయోగించేవారని, పోలీసులు ఈ స్టూడియోకూడా స్వాధీనం చేసుకున్నారని ఆయన చెప్పారు.

మిసైల్ సభ్యులు తాము సేకరించిన సమాచారాన్ని ముగా నాయకుడు ఘులాం రసూల్ జగ్గర్ ద్వారా న్యూఢిల్లీ లోని పాకిస్తాన్ హైకమిషన్‌కు అందజేసేవారని రసూల్ పోలీసులకు పట్టుబడిన నిందితులలో ఒకడని ఆయన అన్నారు.

ఆల్‌ఫాటా ప్రధాన కార్యాలయం జేలం నదీ తీరంలో బార్సూ వద్ద రెండంతస్తుల భవనంలో ఉన్నది. రేకుల షెడ్డు గల ఈ భవనాన్ని పాకిస్తానీ అధికారులు పథకం ప్రకారం రూపొందించి నిర్మించారు.

జాతీయ రహదారి ప్రాంతంలో పీకలను యిన స్థానంలో భవనం నిర్మించబడినట్లు కన్పిస్తున్నది. బయటకుతప్పించుకొనే పథకానికి బయట జరిగేది గమనించడానికి ఇందులో కక్కాని ఏర్పాట్లు ఉన్నాయి. ప్రవేశ మార్గాలు నిష్క్రమణ మార్గాలు అన్ని వేపులనుంచి గట్టిగా కాపాడుకోడానికి వీలుగా రూపొందించబడ్డాయి. భవనం ముందు జాతీయ రహదారి పొడవునా 25 అడుగుల లోతు గల కందకం ఒకటి ఉన్నది.

భవనం కింది అంతస్తు చాలా భాగం నీరు ఉన్నది. అంటే భవనం చాలా భాగం చుట్టు పక్కల ఉన్న చెట్ల పరుగునే ఉన్నది. ముగా సభ్యులయినవారు హఠాత్తుగా ఇంట్లోకి వెళ్లడానికి భద్రతా ఏర్పాట్లు చాలా జరిగాయి. బయట గేటువద్ద రహస్యమైన విద్యుత్ గంట ఉంది. ఎవరయినా వచ్చి నట్టయితే హెచ్చరించడం కోసం ఇంటి ముందు ఒక విద్యుత్ దీపం ఉన్నది. దీపం వెంగటికే ఎవరూ లోనికి వెళ్లే వీలులేదు.

ముగా సభ్యులు ఎత్తుకు రాబడిన ప్రముఖ వ్యక్తులను బందీ చేయడం కోసం భవనంలోపల కిటికీలు లేని నాలుగు ప్రత్యేకమైన గదులు కనిపించాయి.

ప్రక్కనే ఉన్న నదీ తీరానికి తేలికగా తప్పుకోవడానికి వీలుగా భూగర్భ మార్గం నిర్మాణానికి అనువుగా భవనం నెనుక ప్రవేశ మార్గం రూపొందించబడింది. తత్ఫలితంగా ఆరితేరిన ముగా సభ్యులు తప్పించుకొని పోడానికి సౌరంగ మార్గం ఉద్దేశించబడింది.

మూడుసార్ల సంవత్సరాల క్రితమే పాకిస్తాన్‌లో ఈ కుట్ర అంతా రూపొందించబడినదని, ముగాలోని సలుపురు సభ్యులు తరచూ శిక్షణ కోసం సరిహద్దులను దాటి వెళ్లి వచ్చేవారని డి. ఐ. జి. చెప్పారు.

గాంధీ విగ్రహం విధ్వంసం

సత్యసైట్ల చర్య

అమృతసర్, జనవరి 24 : పక్షపాతంగా భావించబడుతున్న కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు మొన్నరాత్రి ఇక్కడ దామ్‌బాగ్ తోటల్లో గల మహాత్మాగాంధి విగ్రహాన్ని నామ రూపాలు లేకుండాచేసి తలమొండెంలు వేశారు.

గుంటూరు జిల్లా లోక్‌సభ సీట్లు

ప్రజాస్వామ్య పక్షాల జాబితాపట్ల అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జనవరి 24 : గుంటూరు లంగోలు, నరసరావుపేట లోకసభ స్థానాలకు ప్రజాస్వామ్య ప్రతిపక్షం సంయుక్త మొన్న విజయవాడలో నిర్వహించిన అభ్యర్థుల జాబితా తాత్కాలికమయినదేనని, తుది జాబితాను కేంద్ర పార్లమెంటరీ బోర్డు తయారు చేయవలసి వున్నదని గుంటూరు జిల్లా సంస్థా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పీమిరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర సంస్థ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ కొండా సుబ్బారెడ్డి లంగోలు జిల్లా సంస్థా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎలమిరెడ్డి నిన్నటిరోజుకడుక ప్రకటనలో తెలియజేశారు.

విజయవాడ సమావేశం ప్రకటించిన జాబితా కార్యకర్తలలో అసంతృప్తి కల్గించింది.

కార్యకర్తల అభిప్రాయాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు జరిగితే నిరుత్సాహం ప్రజలుగలదని వారు హెచ్చరించారు. కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయం నచ్చేవరకు ఎట్టి అపోహలు కల్గించని నిధానగా స్థానిక సమన్వయ సంఘాలు వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

విజయవాడ జాబితా గురించి తమ అభిప్రాయాలను కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు నిన్న పంపించారు.

గుంటూరు పార్లమెంటరీ స్థానానికి ప్రజాస్వామ్య పక్షాల అభ్యర్థిగా జనసంఘం నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణను మొన్న విజయవాడ సమావేశం నిర్ణయించిన సంగతి పాఠకులకు విదితమే.

రాజస్థాన్‌లో 20 స్థానాలలో పట్టుబాటు

నాలుగుపార్టీల ప్రజాస్వామ్య ఫ్రంట్ ఏకగ్రీవం

జైపూరు, జనవరి 24 : రాజస్థాన్‌లోని 23 లోకసభ స్థానాలలోనూ 20 స్థానాలలో నాలుగు పార్టీల ప్రజాస్వామ్య ఫ్రంటు సర్దుబాటు చేసుకొనగలిగింది. సంస్థా కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర, ఎస్. ఎస్. పి. లు ఈ ఫ్రంటులో వున్నాయి.

ఒప్పందం కుదిరిన మూడు స్థానాల విషయంలో నిర్ణయాలు గైకొనవలసిందిగా ఈ పార్టీలు తమ కేంద్ర సమన్వయ సంఘాన్ని కోరాయి. జనవరి 26 లోగా తమ నిర్ణయాన్ని తెలుపవలసిందిగా గూడా ఈ పార్టీలు కేంద్ర సంఘాన్ని కోరాయి.

చిత్తూరు, బన్వారీ, అజ్మీరు స్థానాల విషయంలో ఒప్పందం కుదరకపోయింది.

జనసంఘ నాయకుడు శ్రీ సతీష్‌చంద్ర అగర్వాల్ నిన్న విలేఖరులతో ప్రసంగిస్తూ ఒప్పందం కుదిరిన 20 స్థానాలలో స్వతంత్ర పార్టీకి విడు స్థానాలు, జనసంఘానికి ఆరుగురు, ఎస్. ఎస్. పి. కి మూడు, సంస్థా కాంగ్రెసుకు ఒకటి కేటాయించినట్లు, నాలుగు స్థానాలలో ఇండిపెండెంట్లను బలపర్చాలనిర్ణయించినట్లు తెలిపారు.

ఫ్రంట్ బలపర్చే ఇండిపెండెంట్లలో ఎకనీర్ మహారాజా డాక్టరు కర్ణిసింగ్, శ్రీ కె. బిర్లా, జోధ్‌పూర్ రాజమాత వున్నారు.

ఫ్రంట్‌లోని నాలుగు పార్టీలు తమ ఎన్నికల ప్రచారం కొనసాగించటానికై తమ అధ్యక్షత కింద ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ అగర్వాల్ అన్నారు.

కృష్ణా జిల్లాలో ఏడవతరగతి పబ్లిక్ పరీక్షలు

స్వకీయ విలేఖరి

బందరు, జనవరి 24 : వచ్చే విడారి విడవ తరగతి పబ్లిక్ యోగ్యత ప్రాతిపదికగా ఉపచార పేపర్లను సుంజారు చేయుటకోసం పర్యవేక్షణలో గల యోగ్యతను మదింపు చేయుడానికి ఇప్పటివరకు, 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల సంస్థలో విద్యార్థులు సమాయత్తంచేసి, భవిష్యత్తులో పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులయ్యే వారి శాతాన్ని మెరుగుపరచడానికి వీలుగా కృష్ణా జిల్లాలోఅన్ని రకాల యాజమాన్యం క్రింద గల ఉన్నత పాఠశాలల్లో 1971 మార్చి ఆఖరు వారంలోగాని, ఏప్రిల్‌లోగాని విడవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ వార్షిక పరీక్షలను నిర్వహించాలని నిర్ణయించినట్లు కృష్ణా జిల్లా విద్యాధికారి శ్రీ ఎస్. వెంకటస్వామి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. సమాధాన పత్రాలను అక్కడికక్కడే దిద్దుతారు. ఈ విడారి పబ్లిక్ వార్షిక పరీక్షలలో పాల్గొన మూర్కులను బట్టి విడవ తరగతి ప్రమోషన్ ఫలితాలు నిర్ణయింపబడతాయి.

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న యోగ్యత ఉపకార వేతనాల పథకాన్ని సమితి స్థాయికి కూడా విస్తరించేస్తారు. పాస్టు గ్రాడ్యుయేట్ తరగతులవరకు ఈ ఉపకారవేతనాలు అభించగలవని ఈ విషయంలో పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

———:o:———

మద్రాసు, జనవరి 24 : సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజు నిన్న బెంగుళూరు ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు. విమానం బయలుదేరడం ఆలస్యమైనందున ఆయన ప్రయాణం మానుకున్నారు.

మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు మీదుగా కొచ్చిన్‌కు వెళ్లి ఆక్రా విమానంలో శ్రీ కామరాజుతో సహా 44 మంది ప్రయాణికులు ఎక్కారు కాని వారు ఎక్కిన్నికి కాక, మరొక విమానంలో వారినిదీసుకునివెళ్లగలనని ప్రధాన సైనికాధికారి చెప్పడంతో వారంతా దిగి వచ్చారు.

బెంగాల్‌లో 228 శాసనసభ స్థానాలకు మార్క్సిస్టుల పోటీ

కలకత్తా, జ 2నవరిన్: పశ్చిమ బెంగాల్‌లో 40 లోకసభస్థానాలలో 36 స్థానాలకు, 280 శాసన సభ స్థానాలలో 228 స్థానాలకు ఆరు పార్టీల ఫ్రంట్‌లో ప్రధాన పక్షమైన మార్క్సిస్టు పార్టీ పోటీ చేస్తుంది.

మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ప్రమోద్ దాస్‌గుప్త, ఇతర ఫ్రంట్ నాయకులు నిన్న జరిగిన విలేఖరుల గోష్ఠిలో ఆరుపార్టీల ఫ్రంట్ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు.

ఈ ఫ్రంట్‌లో మార్క్సిస్టు పార్టీ, ఆర్. సి. పి. ఐ, వర్కర్స్ పార్టీ, ఫార్వర్డ్ బ్లాక్ మార్క్సిస్టు, బోల్షివిక్ పార్టీ, నిస్సహ బంగ్లా కాంగ్రెస్ బంగ్లా కాంగ్రెస్‌లో పాల్గొంటున్నాయి. ఈ ఫ్రంట్‌లో ముస్లిములు ఇతర మైనారిటీ వర్గాల ఫెడరేషన్ వేలాదు కలుపుకుంటున్నవి. ఈ ఫెడరేషన్‌కు రెండు లోకసభ సీట్లు కేటాయించారు.

మార్క్సిస్టు ఫ్రంట్ ఎన్నికల ప్రణాళిక

రాష్ట్రాలకు అధికారం, నిధులు సమకూర్చే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని మార్క్సిస్టు పార్టీ నాయకత్వంలోగల ఆరు పార్టీల ఫ్రంట్ తమ ఎన్నికల ప్రణాళికలో కోరారు.

ఈ ఎన్నికల ప్రణాళికను శ్రీ ప్రమోద్ దాస్‌గుప్త నిన్న విలేఖరులకు అందజేశారు.

విలేఖరుల ప్రశ్నకు శ్రీ గుప్త సమాధానం చెబుతూ రాష్ట్రాల పరిపాలనలో కేంద్రం జోక్యం చేసుకొనటాన్ని, నిరర్థకంగా రాష్ట్రపతి పరిపాలనను విధించటాన్ని, రాష్ట్రంలో కేంద్ర పోలీసు దళాన్ని నియమించటాన్ని తమ ఫ్రంట్ వ్యతిరేకిస్తుందని అన్నారు.

సాకిస్తాన్‌తో వెంటనే మామూలు సంబంధాలు నెలకొల్పుకోవాలనీ, బారత్ పాక్ దేశాల సభ్య వాణిజ్యం పునరుద్ధరింపవలసినదనీ కూడా వీరి మేనిఫెస్టో ప్రణాళిక కోరుతున్నది.

———:o:———

"డిగ్రీలు కాదు ఉద్యోగం కావాలి"

ఉస్మానియా స్వాతంత్ర్యోత్సవ ఉద్యమ ప్రదర్శనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 24 : నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన నిత్యవిద్యాలయ స్వాతంత్ర్యోత్సవంలో తమకు ఉద్యోగాలు కావాలని డిగ్రీలు కాదని, నినాదాలు చేస్తూ కొంతమంది విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు.

అఖిలభారతీయ విద్యార్థి పరిషత్‌కు చెందిన ఈ విద్యార్థులు విశ్వవిద్యాలయ అధ్యక్షులు ఆయిన గవర్నరు శ్రీ బంయాబాయ్ దేశాయ్ ప్రసంగించడానికి లేవగానే ఈ ప్రదర్శన ప్రారంభించారు. ఉపాధికల్పన ప్రతిపదికగా భారతీయీకరించిన విద్యా బోధన కావాలని, స్వాతంత్ర్యోత్సవాలను భారతీయీకరించాలని, విద్యావంతులలో నిరుద్యోగులు సాంఘిక జడ్డం అని, అలుసనంటి విద్యార్థులా అని ఈ పరిస్థితికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని ప్రదర్శన అట్టలు పట్టుకొని వారు నినాదాలు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో యువజన సమాఖ్య విద్యార్థులు కొందరు కూడా ఉద్యోగాలు కావాలంటూ కొంత సేపు నినాదాలు చేశారు.

కొత్తకాంగ్రెసు విధానాలవల్ల దేశంలో ప్రగతి పతిపంభన

మొరార్జీ దేశాయ్ విమర్శ: ఎన్నికల ప్రచార సభల్లో అలరపటు నిరసన

బొంబాయి, జనవరి 24 : ప్రజాస్వామ్యానికి సమాధానం చెప్పడంలేదని, గడచిన విడారివ్వరలో కొత్త కాంగ్రెసు అనుసరించే విధానాలవల్ల దేశ ప్రగతి స్తంభించిపోయిందని, సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జి దేశాయ్ మొప్పు ముక్కడ పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ గుజరాత్‌లోని సంస్థా కాంగ్రెసు ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రధాన ప్రయత్నిస్తున్నారని రాష్ట్రంలో అస్థిరత్వం కోసం రాష్ట్రపతి పాలనను అక్కడ విధించారని ఆయన అన్నారు.

ఎన్నికల ప్రచార సభలో అందరు నాయకులు చెప్పిన మాటలను వినాలని, అంతరాత్మ చెప్పిన దాన్నుసరించి ఓటు చేయాలని ఆయన కోరారు.

గుజరాత్ మాజీ విద్యామంత్రి శ్రీ గోవర్ధన్‌దాస్ చౌకావాలాను వ్యతిరేకించిన యువకుల సూరత్‌లో దవర్తనవాయి రక్షణ ప్రదర్శనలు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సభలను నెదరగొట్టడానికి జరుగుతున్న ప్రయత్నాలవ అయిన విరసించారు.

శ్రీ దేశాయ్ సూరత్‌నుంచి లోకసభకు పోటీ చేస్తున్నారు.

———:o:———

బెంగాల్‌లో కొత్త ఫ్రంట్

బంగా కాంగ్రెసు ర్పాటు

కలకత్తా, జనవరి 24 : పశ్చిమ బెంగాల్‌లో రాబోవు ఎన్నికలలో పోటీ చేసేందుకు కొత్త కాంగ్రెస్ మినహా ఇతర ప్రజాస్వామ్య పక్షాలతో కలసి ఒక సంఘటనగా ఏర్పడాలని బంగ్లా కాంగ్రెస్ సంకల్పించింది. పార్టీ రాష్ట్ర సంఘం ఈ ప్రతిపాదన ఆమోదించినట్లయితే నేడు ఇందుకు సంబంధించిన అధికార ప్రకటన వెలువడుతుంది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మణీకుమార్ ధార నిన్న పార్టీ కార్యదర్శివర్గం సమావేశం సందర్భం ఈ విషయాన్ని తెలియజేస్తూ పి. ఎస్.పి. (రెండువర్గాలు) తరుగుబాటు ఎస్. ఎస్. పి. పోకలన్ను పార్టీలు తాము పేర్కొని ప్రజాస్వామ్య పక్షాలని అన్నారు.

———:o:———

##

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకించలేదు

ప్రధాన మంత్రి అరోపణపై స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ రంగా ఖండన

సింగపూరు, జనవరి 24: విశాఖపట్నం జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటును తాము వ్యతిరేకించినట్లు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ఆరోపణను స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా నిన్న ఇక్కడ ఖండించారు.

ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు విశాఖపట్నం జిల్లాలోని పాత్రుని (సఫలం) చాలా కాలం నిర్లక్ష్యం చేయడమే తాము గట్టిగా వ్యతిరేకించామని కూడా ఇక్కడ ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ ఆయన తెల్పారు.

భూమిపై దైవతుల్యుల అస్తిత్వాన్ని నాశనం చేయాలని కొత్త కాంగ్రెసు కోరుతున్నప్పుడన్న తమ అభ్యర్థనను ఆయన పునరుద్ఘాటించారు. శ్రీమతి ఇందిరాగాంధి శాంతి భద్రతలను, ప్రజల ప్రాథమిక హక్కులను త్యజనం చేస్తున్నారన్నారు. ఆమె తన కుమారునికి చిన్నకార్ల తయారీ ప్యాక్టరీకి అనుమతి ఇచ్చి, తాను పొదుపరినన్నని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని, దేశంలో పెచ్చుమీరుతున్న దారిద్ర్యాన్ని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఆమె ప్రభుత్వం విఫల మైందనీ, కూడా శ్రీ రంగా అన్నారు.

శ్రీ రంగా ఉద్యమం, తిరుతంపర గ్రామాలు కొన్నా, ఇచ్చాపురం పిక్కా గ్రామాలలోనూ నడుస్తుందన్నారు. సోంపేట, బారువ, మందస, పూరీపురం ప్రాంతాలలో నిర్వహించిన 22వ తేదీన ఆయన తన ఎన్నికల ప్రచారం మొదటి దశ్యాన్ని పూర్తి చేశారు.

శ్రీకాకుళంలో నిరోధ్ పక్షోత్సవం

శ్రీకాకుళం, జనవరి 24: నిరోధ్ పక్షోత్సవాలను విద్యుత్‌మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు జిల్లాలో ప్రారంభోత్సవం గావించారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. శ్రీరాములు నాయుడు అధ్యక్షత వహించారు. జిల్లా వైద్య అధికారి డా. కె. జగన్నాథరావు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు ఇప్పిలి వెంకట్రావు, డా. కె. రామచంద్రరావు, కర్రి నారాయణరావు, ఎం. పి., టి. సత్యనారాయణ ఎం. ఎల్. ఏ. ఎ. ఎస్. శాస్త్రిలు ప్రసంగించారు. జిల్లా ఆరోగ్య డిప్యూటీ అధికారి డా. ఎన్. నరసింహం వందన సమర్పణ చేశారు.

4వ కాలం తిరువాయి

రాష్ట్ర రంగాలలో వారికి సరళమైన పాలనా పద్ధతులపరం.

తెలుగును అధికార భాషగా చేయడం. ప్రభుత్వ, కాని ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగంలో అన్ని స్థాయిలలోను దానిని ఉపయోగించడం.

ఉర్దూ సెంపాండదానికి పూర్తి ప్రోత్సాహాన్ని యివ్వడం.

జాతీయ స్థాయిలో లింక్‌గా ఉండడానికి హిందీకి జనాదరణ సమకూర్చడం.

ఉద్యోగావకాశాలు మరింతగా ఉండేవిధంగా విద్య విషయంలో ప్రాధాన్యతనివ్వడం.

కుల, మత, వర్గ, ప్రాంతీయ పక్షపాతాలను పరిగణనలోకి తీసుకునే సంకుచిత మనస్తత్వాన్ని రూపుమాపడానికి జాతీయ సమైక్యతను పెంపొందించడానికి కృషి చేయడం

పట్టణ పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధికి అనుకూలంగా వనరుల వినియోగానికి, సౌన్నత్యపూర్ణమైన సత్వరాభివృద్ధికి కృషి చేయడం.

సన్నకారు రైతులు, ప్రాథమికావసరాల విషయం ప్రత్యేక శ్రద్ధ వహించడం గ్రామీణ పరిశ్రమల పెంపొందించడం ఆ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారు.

ఇంకా ఈ దిగువ అంశాలను ఎన్నికల ప్రణాళికలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని శ్రామిక వర్గాల ప్రయోజనాల పరిరక్షణ కృషి చేస్తామని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలుండే విధంగా చూస్తామని సరసమైన ధరలకు నిత్యోపయోగదారులకు సరకు లభ్యమవడానికి కృషి చేస్తామని కూడా ఆ ప్రణాళికలో పేర్కొనడం జరిగింది.

సభ్యులను పంధాలో సహకారాత్మకమన్నది ప్రోత్సహించడం, పెద్ద కమతాల పై, భవనాల పై, ఆస్తుల పై సరసమైన పరిమితుల విధింపు విషయం కూడా ఆ ప్రణాళికలో పొందుపరచడం జరిగింది.

పెద్ద వ్యాపారస్తుల పై ఆస్తుల పై ఎక్కువ రాబడులు గల వారిపై ఎక్కువ పన్నులు విధిస్తారు. ఎక్కువ ఆస్తి పన్నును తగ్గిస్తారు. స్వల్ప అదాయాన్ని సమకూర్చే పుస్తకాలపై నామమాత్రపు పన్ను ఉంటుంది. సహకారంలో జరిగిన నష్టాలను పన్నులనుండి మినహాయింపు యిస్తారు.

దీనివలన నివాస పరిస్థితి మెరుగుగ పరిణమించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, పట్టణ ప్రాంతాలలో మురికివాడల మరుగుదొడ్లను సాధ్యమైనంత తగు ప్రాధాన్యం యిస్తారు.

జీవితంలో అన్ని రంగాలలో భారతీయ దృక్పథాన్ని పెంపొందిస్తారు. విదేశీ వ్యాపారాన్ని తగ్గించడానికి కృషి చేస్తారు.

జీవితంలోని అన్ని రంగాలలో నైతిక విలువలను గుర్తింపు కు కృషి జరుగుతుంది.

ఈ పై లక్ష్యాలను అశయాలను, కార్యక్రమాలను కార్యరూపంలో పెట్టవలసిందిగా మధ్యంతరకాల దిగువ తరహా మధ్యంతరకాల ప్రజాసీకానికి తెలంగాణా కాంగ్రెసు విజ్ఞప్తి చేస్తున్నది. తమకు మద్దతు సమకూర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

చోడవరం, జనవరి 24: పాలకొండ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ కె. వి. రామారావు అనకాపల్లి నియోజకవర్గం నుంచి లోక్‌సభ స్థానానికి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేయనున్నాయని తెలియజేస్తున్నారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి గత శుక్రవారం ఉదయం న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎం. సిక్రీచేత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

బీదవారు, సంపన్నుల మధ్య అంతరాలుతగ్గించేయుకుకృషి

తెలంగాణా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో వెల్లడి: పతేక రాష్ట్రసాధనలక్ష్యంగా ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 24: నవభారతంలో పంచవన్నెలు, శిఖరపు పెద్ద అసమానతలను తగ్గించడానికి తెలంగాణా కాంగ్రెస్ కట్టుబడి వున్నదని తెలంగాణా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

తెలంగాణా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను శ్రీ లక్ష్మణ్ విడుదలచేస్తూ సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో తీవ్రమైన మార్పులకు అనువు పార్టీ కట్టుబడి వున్నదని చెప్పారు.

ఈ ఎన్నికల ప్రణాళికలో ఏలా పేర్కొనబడింది: తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రం కావాలన్న కోర్కెను సాధించడానికి తెలంగాణా కాంగ్రెస్ తన కృషిని కొనసాగిస్తుంది. ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కావాలన్న తమ స్పష్టమైన వాంఛను ప్రకటించినందువల్ల పరిపాలనా ఇతర సౌకర్యాలు కూడా తీసుకోవలసి వున్నది. రెండు ప్రాంతాల మధ్య సమన్యాయం పరిష్కారానికి, రాష్ట్ర ఏర్పాటు అన్న సూత్రాంతరం రావడం. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం సమస్యా పూర్తిగా పరిష్కారం కావాలనీ, రాజకీయ ఒప్పందాలు కాకుండా ప్రజల అభిప్రాయాలు గౌరవించి, ప్రజలకు కేంద్ర పాలనలో సమాన అవకాశాలు కల్పించడం. అందువల్ల తెలంగాణా కాంగ్రెస్ ఈ బాధ్యతను స్వీకరించింది.

ప్రజాసమితి నాయకుల అస్తుడు నాగ్దానాలు, ప్రకటనలను, ప్రత్యేక రాష్ట్ర వాదనను వ్యతిరేకించడం ఉపయోగించుకుంటున్న దేశంలోని ప్రజలు స్పష్టంగా గుర్తించగలగడం సంతోషకరమైన విషయం. తెలంగాణా లక్ష్యాన్ని పక్షపాతపరచి వ్యక్తిపూజను ప్రోత్సహించడం తెలంగాణా ప్రజాసమితి నాయకత్వం ఏకైక లక్ష్యం. ప్రజాసమితి నాయకులు దురహంకారము, అసహనమైన దోరణి సమితిని జనియ సక్తిగా మారుస్తూ వారు చేపట్టిన చర్య, వారి అవకాశవాదం రాజకీయ అస్థిర వాతావరణాన్ని సృజించగలదు. ఇది ప్రత్యేక తెలంగాణా లక్ష్యానికి పాడ కలిగించగలదు.

ఇటువంటి పరిస్థితులలో తెలంగాణా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో పొందుపరచిన అంశాలు. వీటివల్ల ప్రత్యేక తెలంగాణా పొందే కొన్ని అవకాశాలను కోల్పోయారు.

ప్రజాసమితి రాజకీయ పార్టీ కావడం మాత్రమే కాక, దాని నాయకులు సమితికి కొత్త కాంగ్రెస్‌తో పాటు పుండే నిధంగా చేశారు. ఈ అక్రమమైన పొత్తు స్పష్టంగా కానవస్తుంది. ఇతర రాజకీయ పక్షాల నాయకులు దీనికి సహకరించినా, వారిని సమితిలో చేరకుండా ఆ నాయకులు అవరోధం కల్పించారు. దీనిలో కోపపూరితులైన ప్రత్యేక తెలంగాణావాదులు ప్రజాసమితిని, దాని నాయకత్వాన్ని త్యజించి, పోటీ ప్రజాసమితిపెట్టారు.

తెలంగాణా కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రత్యేక తెలంగాణా లక్ష్యమే ఇతర పార్టీతో తమ పార్టీ సంబంధాలను నిర్ణయిస్తుంది. తెలంగాణా కాంగ్రెస్ టికెట్టుపై పోటీచేసిన ఎన్నికయ్యే అభ్యర్థులు, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఇవ్వడానికి మాకే ఇచ్చే ప్రభుత్వానికి కేంద్రంలో అధికారంలోకి రావడానికి తోడ్పడతారు.

తెలంగాణా కాంగ్రెస్ బీదవారు, సంపన్నుల మధ్య అంతరాన్ని తగ్గించడానికి కృషిచేస్తుంది. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో తీవ్రమైన మార్పులకు కృషి చేస్తుంది.

సార్వభౌమత్వం— కేంద్రప్రభుత్వం, శాసన సభ— రాష్ట్రప్రభుత్వం అదేతర అన్ని స్థాయిలలోను ఈ దిగువ పేర్కొనిన కార్యక్రమాల అమలుకు కృతనిశ్చయంతో తెలంగాణా కాంగ్రెసు పని చేస్తుందని ప్రతిజ్ఞ చేస్తున్నది. లక్ష్య సాధనకు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుంది. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం కృషి చేస్తుంది.

తెలంగాణా ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారికి సముచితమైన స్మారక చిహ్నాలు నెలకొల్పుట.

ఉద్యమంలో పాల్గొన్న ఫలితంగా విద్యకు అంతరాయం ఏర్పడిన విద్యార్థులకు సాధ్యమైనన్ని ఎక్కువ రాయితీలు సౌకర్యాలు కలిగించడం

ఇతర విద్యార్థులకంటే ఎక్కువ యిబ్బందులకు గురయిన విద్యార్థులకు ఉద్యోగాలు సమకూర్చడంలో సదుపాయాలు. తెలంగాణా ఉద్యమంలో అనేక రెట్లకు గురయిన వారికి నీదవారు అయిన మృత సైనికుల కుటుంబాలకు సాధ్యమైనంత తగిన సహాయం చేయడం.

ప్రస్తుతం ఆంధ్ర పోదరుల చేతులలో బాధలకు గురవుతున్న విధంగా ప్రత్యేక తెలంగాణా ఏర్పడిన తరువాత కొద్ది మంది తెలంగాణా వారి పెత్తనం తెలంగాణా ప్రజలు యిబ్బందులు పాలు కాకుండా చూడడం.

సమాజంలోని బలహీన వర్గాల వెనుకబడిన వర్గాల సమగ్రరణ— రాజకీయ, సాంఘిక ఆర్థిక రంగాలలో వారికి సమమైన అవకాశాలు కలుగచేయడం, ప్రభుత్వ, కాని ప్రభుత్వ స్థానిక సంస్థలలో తగిన భాగస్వాములుగా వారిని చూడాలి. మహిళల పురోభివృద్ధికి చక్కని అవకాశాలు, ప్రత్యేక రాయితీలు కల్పించడం.

అల్ప సంఖ్యాక వర్గాలలో సరసంగా వ్యవహరించడం— ప్రభుత్వ రాజకీయ, సాంఘిక,

(మిగతా 4వ కాలంలో

కొత్తకాంగ్రెస్ విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

మెజారిటీ ఉండడం అవసరమని పేర్కొన్నారు.

ఈ దిగువ కార్యక్రమాలకు ప్రజలనుండి స్పష్టమైన ఆమోద ముద్ర కోరుతున్నారు.

ప్రజాస్వామిక పద్ధతులద్వారా సోషలిజంను నిర్మించి తీసుకువెళ్లాలి. సత్వరమైన ఆదాయం పెరగడానికి గల పరిస్థితులను సరళీకరించడం జరుగాలని ఆ ప్రణాళికలో కొత్త కాంగ్రెసు పేర్కొన్నారు.

ప్రజలందరు ప్రశాంతంగా జీవించడానికి నిద్రపోవు శక్తులను అణచివేయడం జరుగుతుంది.

సమతాత్మ విధానాన్ని సరిదిద్దించడం సమాజంలోని బలహీన వర్గాల అల్ప సంఖ్యాకవర్గాల ప్రయోజనాల పరిరక్షించడం, ముఖ్యంగా వెనుకబడినవర్గాల, షెడ్యూల్డు కులాల షెడ్యూల్డు తెగల ప్రయోజనం పరిరక్షణ చేయదలచినట్లు ఆ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారు.

రాజభరణాలవంటి కాలవ్యతిక్రమైన సదుపాయాలను రద్దు చేస్తామని, రాజడి లోగల వ్యయాన్ని తగ్గించుతామని కోరారు.

పెట్రోలజి స్థైర్యతలను అదుపులపరచడం ద్వారా వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాన్ని తీవ్ర సాగించడం జరుగుతుందన్నారు. అందువల్ల సన్నకారు రైతులు, పేట్టు రైతులు, భూములు లేని దీదవ పరిస్థితి మెరుగుపరచవచ్చునన్నారు.

ఉద్యోగాలకు కొత్త సృష్టి కల్పించడం, తద్వారా జాతి నిర్మాణ కార్యక్రమంలో పౌరులు పాల్గొనడానికి అవకాశం కలుగచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని విస్తరించి చేయ లేని పని కోసం తీరును మెరుగు పరుస్తారు.

ఆర్థిక వ్యవస్థలో ప్రయోజనం రంగం తగిన సాత్రత నిర్వహించడానికి వీలు కలుగచేస్తారు అయితే సంపద కేంద్రీకరణను అణచివేస్తారు.

ధరల కంట్రోలు చేయడం, ప్రజలకు అత్యవసర వస్తువులు సరసమైన ధరలకు సప్లయి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

పాఠశాలలకు వెళ్లే వయస్సు రాని పిల్లలకు పౌష్టికాహారం యివ్వడానికి శిశు సంక్షేమ కార్యక్రమాన్ని చేబూనుతారు.

బాలబాలందరకు ప్రాథమిక విద్యా పథకం కలుగచేస్తారు. దేశ అవసరాలకు అనుగుణంగా సెకండరీ, ఉన్నత విద్యను రూపొందిస్తారు.

ఈ విద్యకు అనుకరమైన కార్యక్రమం సమీక్షణ చేస్తారు.

నెల్లిమర్లలో స్టేట్ బ్యాంకు కార్యాలయం

నెల్లిమర్ల, జనవరి 24: నెల్లిమర్ల గ్రామంలో స్టేట్ బ్యాంకు సబ్ ఆఫీసును శ్రీ పి. సాంబశివరాజు, ఎం.ఎల్.ఎ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ డి.ఎస్. వి. వి. రామరావు, సభకు అధ్యక్షత వహించారు. విజయనగరం బ్రాంచి మేనేజరు శ్రీ ఆర్. వి. ఎస్. ఎల్. గణపతిరావు స్వాగతం చెప్పారు.

మద్రాసులో డి.ఎం.కె. పార్టీచె బ్రహ్మాండమైన ఊరేగింపు

మద్రాసు, జనవరి 24

మద్రాసునగరంలో నేడు డి. ఎం. కె పార్టి ఒకటి పెద్ద కార్యకర్తలతో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

నేటి ఉదయం జరిగిన ఊరేగింపులో వందలాది బస్సులు, లారీలు, సైకిల్ రిక్షాలు, 50 ట్రాక్టర్లు డి. ఎం. కె. కార్యకర్తలతో ఊరేగింపులో పాల్గొన్నవి. వేలాదిమంది పార్టి కార్యకర్తలు, సానుభూతిపరులు ఊరేగింపులో నడిచివెళ్లారు.

శ్రీ కరుణానిధి, పార్టి కార్యదర్శి శ్రీ వి. ఆర్. నెడుంజెలియన్, ఇతర అగ్ర నాయకులు టాపు లేని కారులో ఊరేగింపు ముందు ఉన్నారు.

స్టర్లింగు సి. ఎస్. అన్నాదురై, ఇతర నాయకుల చిత్రపటాలను పట్టుకుని ఊరేగింపువారులు డి. ఎం. కె. పార్టీకి అనుకూలంగాను, కామరాజుకు వ్యతిరేకంగాను నినాదాలు చేస్తూ ఊరేగారు. సంస్థా కాంగ్రెసును వ్యతిరేకంగాకూడా పీరు నినాదాలు చేశారు. డి. ఎం. కె. పార్టి సాధించిన విజయాలను తెలిపే అట్టలను కూడా పీరు ప్రదర్శించారు.

వేలాదిమంది పార్టీ వలంటీర్లతో నందనాలి వావానాలు ఊరేగింపులోను, సభలోను పాల్గొనేందుకు జిల్లాలనుంచి నగరానికి వచ్చినవి.

ఉదయం 10 గంటలకు ఇరెండ్ మైదానంనుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపు మహాసభ జరిగే ఆశోక్ నగర్‌కు చేరడానికి 5 గంటలు పట్టింది. ఊరేగింపు అన్నా విగ్రహం దగ్గరకు రాగానే హర్షధ్వానాలు మిన్నుముట్టినవి. ఊరేగింపు మార్గంలో వేలాదిమంది బారులు తీర్చి నిలబడి ఊరేగింపును తిలకించారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం మద్రాసు రాక

మద్రాసు, జనవరి 24: మధ్యంతర ఎన్నికలలో సీట్ల కేటాయింపుపై డి. ఎం. కె. తో చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభనపై అధిష్ఠానవర్గంతో సంప్రదింపులు జరిపేన అనంతరం కొత్త కాంగ్రెసు నాయకుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం న్యూఢిల్లీనుంచి నేడిక్కడకు తరిగివచ్చారు.

స్థానిక నాయకులతో చర్చించకుండా తానేమీ చెప్పలేనని ఆయన విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో అన్నారు.

తమిళనాడు కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. స్వామినాథన్, శ్రీ ఎన్. మహాలింగంలు విమానాశ్రయంలో శ్రీ సుబ్రహ్మణ్యంతో కొద్దిసేపు చర్చలు జరిపారు.

రిపబ్లికన్ పార్టీ నిర్ణయం

మద్రాసు, జనవరి 24: మధ్యంతర ఎన్నికలలో తాము సంతంత్రంగానే పోటీ చేయగలమని రిపబ్లికన్ పార్టి రాష్ట్ర సంఘం నేడిక్కడ ప్రకటించింది.

మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలకు, 20 శాసనసభ స్థానాలకు తమ అభ్యర్థులను నిలబెట్టగలమని ఆ ప్రకటన తెలిపింది.

విశాఖపట్నంలో నిరోధ్ పక్షోత్సవములు

విశాఖపట్నం, జనవరి 24: విశాఖపట్నం జిల్లా నిరోధ్ పక్షోత్సవములకు ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీ పాగి సూర్యనారాయణరాజు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను వివరించారు.

జిల్లా వైద్య అధికారి డా. ఎస్. శ్రీరాములు శ్రీ ఎస్. ఎస్. ఆచంట ప్రసంగించారు.

డా. టి. రామమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ యం. వి. బాపిరాజుశర్మ వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

టాంజానియా-భారత్ మధ్య ఇతోధిక వాణిజ్యాభివృద్ధి

అధ్యక్షుడు నైరేరేతో ఇందిరాగాంధి చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 24: టాంజానియా అధ్యక్షులు జూలియస్ నైరేరేకి, భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి మధ్య నిన్న ఉభయ దేశాల మధ్య అర్థిక సాంకేతిక సంబంధాలను బలోపేతం చేసే విషయమై చర్చలు జరిగాయి.

ఉభయ నాయకుల మధ్య చర్చలు సుమారు 45 నిముషాలు జరిగినప్పుడు రెండు అధికారులు తప్ప ఎవరూ లేరు. అటు తరువాత ఉభయదేశాల ప్రతినిధులు రెండు చర్చలలో పాల్గొన్నారు. అప్పుడు చర్చలు సుమారు పంద నిముషాలు కొనసాగాయి.

చర్చల తరువాత ఒక అధికారి ప్రతినిధి మాట్లాడుతూ టాంజానియా అధ్యక్షుడు తమ దేశానికి భారత్ నుంచి సాంకేతిక నిపుణులను పంపవలసిందిగా కోరారని అన్నారు.

టాంజానియాలో' లుంకా త్రవ్వి కనుగొనవలసిన బొగ్గు నిధులున్నాయి. వీటిని ఉభయ తారకంగా కనుగొని విషయమై రెండు నాయకులు చురుచురు చర్చలు జరిపారు అని తెలుసు వచ్చింది.

కొత్తగా రెండు దేశాల మధ్య ఏయే రంగాలలో వ్యాపారం కొనసాగించవచ్చును అన్న విషయమై కూడా నైరేరే, ఇందిరాగాంధీలు చర్చించారు.

టాంజానియాలో పెకింగ్ సహాయంతో నిర్మింపబడుతున్న రైలు మార్గాలలో వీరు పాల్గొనే నిమిత్తం రైల్వే వ్యాగన్లను, రైలు బండ్లను కొనుగోలు చేయడానికి గల అవకాశాలపై కూడా ఉభయ దేశాల నాయకులు చర్చించారు.

దేశంలోనున్న మరికొన్ని ప్రాజెక్టులను కూడా నైరేరే కార్యక్రమంలో చేర్చారు. భారత ప్రగతిపట్ల అధ్యక్షుడు జూలియస్ నైరేరే చాలా ఆసక్తి చూపించుతున్నారు.

ఇరుదేశాల నాయకులు అంతరంగికంగా జరిపిన చర్చలలో అంతర్జాతీయ పరిస్థితులపై చర్చలు జరిపారు అని భావిస్తున్నారు. వివరాలు తెలియవు.

నైరేరే గౌరవార్థం రాష్ట్రపతి విందు

అభివృద్ధి చెందుతున్న దేశాలు పరస్పరం సహాయం చేసుకోవడాన్ని ఆ భావనికి భారతదేశం టాంజానియాకు చేస్తున్న సహాయమే ఒక ఉదాహరణ అని టాంజానియా అధ్యక్షుడు నైరేరే గౌరవార్థి రాష్ట్రపతి తమ గౌరవార్థం చేసిన విందు సందర్భంగా సూచించుతూ పేర్కొన్నారు.

"సంతోషం ఒకటి అమెరికా సహాయం కొనడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదురు చూడవలసి వస్తుంది. మేము ఈ ఉదయం భారత నాయకులతో జరిపిన చర్చలు ప్రత్యుపకరంగా వున్నాయి. భారతదేశానికి విదేశరంగంలో గల అనుభవాన్ని మేము పరిశీలించుకోగలమనే నమ్మకం కలిగించిందనిన్నైరేరే పేర్కొన్నారు.

అధ్యక్షులు శ్రీ వి. వి. గిరి మాట్లాడుతూ టాంజానియాకు భారత్ అనుభవాన్ని ఉపయోగపడేలా సహాయాలు చేయడానికి అందుబాటులో వున్నాయి అని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం పొందిన తరువాత ఆఫ్రికా దేశాల సంబంధాలు మెరుగైనాయి అని ఉద్ఘాటించారు. అధ్యక్షులు వి. వి. గిరి మాట్లాడుతూ తమ తమ ప్రసంగాలలో ఉద్ఘాటించారు.

టాంజానియాలో స్థిరపడిన భారతీయుల స్వాతంత్ర్యం రక్షణ ఇరువురు, పక్షిన తరువాత టాంజానియా అభివృద్ధికి యోధులుగానే పోరాడుతున్నారు అని పేర్కొన్నారు.





డి ఎం కె. ఎన్నికల ప్రణాళిక

(1వ పేజీ తరువాయి)

యని, సోషలిస్టు సమాజం లక్ష్యంగా ఉన్నదని పేర్కొన్నారు.

సాంఘిక దార్శనికుడు డి. ఎం. కె. సాధించిన ఫలితాలు అసమానమైనవనిగా పేర్కొని సాంఘిక సంస్కరణలకు సంబంధించి తమ కార్యం కొనసాగుతుందన్నారు.

రాష్ట్ర స్వతంత్ర ప్రతిపత్తి విషయంలో తమ వైఖరిని పునరుద్ఘాటించడం జరిగింది.

భారత్ ఫెడిస్టంగా ఉండడానికి అవసరమైన రంగాలలో కేంద్రానికి అధికారాలు ఉండాలని, మిగిలిన రంగాలలో అధికారాలు రాష్ట్రాలకు యివ్వాలని పేర్కొన్నారు. ఇందు నిమిత్తం రాజ్యాంగంను సవరించాలన్నారు.

రాష్ట్రాలకు రాజకీయ, ఆర్థిక రంగాలలో ఎక్కువ అధికారాలు ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్నిహితంగా ఉంటుందని, కేంద్రం నుండి ఆ అధికారాల స్వీకరించిన తరువాత ప్రజలు ఆశించిన విధంగా సేవ చేయవచ్చునని పేర్కొన్నారు.

తమిళం—ఇంగ్లీషు రెండు ఉంటాయని, తమ ద్విభాషా విధానంలో మార్పు లేదనిస్పష్టం చేశారు. హిందీకి ఎలాంటి స్థానం ఉండదన్నారు.

ఇంగ్లీషు కొనసాగడానికి రాజ్యాంగాన్ని సవరించాలని డి. ఎం. కె. కోరుతుందన్నారు.

రాష్ట్రపతి డిగ్రీ స్థాయి వరకు ఉచితవిద్యను సమకూర్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు. ప్రస్తుతం ప్రి—యూనివర్సిటీ స్థాయి వరకు ఉచిత విద్యా సౌకర్యం ఉంది.

కొన్ని భాషా తరువాత, మధ్యతరగతి సరిక్రమల విషయంలో సంయుక్త రంగం నిర్మాణం డి. ఎం. కె. ప్రణాళిక పెడుతుందన్నారు.

బి. కె. డి. కి ఉండా విమానం ఇవ్వాలి

కొత్తకాంగ్రెస్‌కు ఇచ్చినసదుపాయంపై ఎన్నికల అధికారికి ప్రకాశ్ వీరశాస్త్రి లేఖ

న్యూఢిల్లీ, జనవరి 24: డబ్బుచెల్లించి ప్రతిపక్షాన్ని తమ ఎన్నికల ప్రచారానికి గాను ఒక మధ్యతరహా విమానాన్నిగాని, ఒక హెలికాప్టర్‌నుగాని అభిలషించి జెయ్యాలనికోరుతూ భారతీయ క్రాంతిదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ఎన్నికల కమీషనర్‌కు ఒక లేఖ వ్రాశారు.

"ఈ సదుపాయాన్ని కొత్త కాంగ్రెసు నాయకులకు ఇచ్చినట్లే సమకూర్చడం జరిగింది. వారి సభలు విమానాలు చేస్తున్నట్లే మేమును ఈ సదుపాయాన్ని బి. కె. డి. కి కూడా ఎర్పాటు జేయడం న్యాయం. అందువల్ల ఇందుకు సంబంధించిన అధికారులను సంప్రదించి బి. కె. డి. కి కూడా ఈ సదుపాయాన్ని వర్తింప జేయవలసిందని మిమ్మల్ని కోరుతున్నాం అని కూడా ఆయన తన లేఖలో తెలిపారు.

తలనొప్పా? ఫ్లూ?

తాలోఫెన్ బాధానివారిణి మాత్రలు

చప్పున, చల్లగా మీ బాధని పోగొడ్తాయి

తాలోఫెన్ ఉన్నచోట బాధ ఉండదు

తాలోఫెన్ మాత్రలు ఇప్పుడు విరివిగా దొరుకుతున్నాయి.
తలనొప్పి, పంటినొప్పి, పూలక్షణాలు,
కండరాలనొప్పి - వీటికి తాలోఫెన్ వాడిచూడండి.
తాలోఫెన్ మాత్రలు పెద్దవి, గుణంలోనూ గొప్పవి.
తాలోఫెన్ మాత్రల తయారుకి వాడబడే ఉత్తమ గొపరిత్తి ప్రమాణాలు ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసేవి.

ఇవి అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారీవే అని గుర్తు ఉంచుకోండి.
అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు-4

ఆకాశవాణి

మంగళవారం, జనవరి 26

హైదరాబాద్-ఎ

405.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.50 స్తుతిమాల 7.15 చిత్రసీమ 7.30 దేశ భక్తి గేయాలు 8.30 విజయవాడ వలె మ. 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ 2.00 పిల్లల ప్రత్యేక కార్యక్రమం 2.20 మూట బదుగురం

సా. 5.30 అన్వార్ హుస్సేన్ ఖాన్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయ రాయలకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 రిపబ్లిక్ దినోత్సవ సందేశం - ఆంధ్రప్రదేశ్ గవర్నరు 7.30 ఎన్. ప్రభాకరి 8.00 పరివర్తన పత్రం 8.30 మీరుకోరిన పాటలు 9.15 విజయవాడ వలె 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప 333.3 మీ

విశాఖపట్నం 322.6 మీ

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

217.4 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీతం 6.45 సరోద్ 7.15 విద్యార్థులకు 7.45 చిత్రసీమ 8.15 స్వీయ కవిత 8.30 చిత్రపటాలే 8.45 ప్రసంగం

మ. 2.00 హిందూస్థానీ సంగీతం 2.10 శాస్త్రీయ సంగీత 2.30 స్త్రీల కార్యక్రమం

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 6.00 కదంబ కార్యక్రమం 6.30 లలిత సంగీతం 6.45 చిత్రపటాలే 7.30 క్రీడారంగ సమీక్ష 7.45 చిత్రసీమ 8.30 సుగం సంగీత్ 9.00 చిత్రపటాలే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 లయ విన్యాసం 7.30 వాద్య బృందం 7.45 సంగీత శిక్షణ 8.30 శ్యామ శాస్త్రి కీర్తనలు

మ. 11.45 చిత్రతరంగిణి 12.00 దేశ భక్తి గేయాలు 12.30 కార్మికులకార్యక్రమం 1.00 వనితావాణి 1.40 పసిడిపంటలు 2.00 వీణ

సా. 5.30 హైదరాబాద్ వలె 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కల్పలత 7.15 పంటపనులు 7.45 యువభారతి 9.15 ఎస్.ఎస్. బాలసుబ్రహ్మణ్యం 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత మృతం 8.30 వాద్య సంగీతం 8.45 చిత్రగానం 9.15 రూపకం 9.30 హరి అచ్యుత రామశాస్త్రి 10.00 వీణ 10.30 పిహాశై

మ. 11.55 జానిలెసెయిదిగల్ 12.00 గురువాయూరి పెద్దమ్మాళ్ 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా. 5.30 సంగీత పాటలు 5.45 మెల్లిసై 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 రిపబ్లిక్ దినోత్సవసందేశం 8.30 హరి అచ్యుత రామశాస్త్రి 9.15 గాత్రం 11.00 జనగణమన.

ఏ మార్గం అనుసరించాలో నిర్ణయించుకోవాలి

ఏలూరు సభలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, జనవరి 24: తన పదవి కోసమే మన ప్రధాన మంత్రి చేసే ప్రయత్నాలన్నీ నిర్ణయింపబడ్డాయని అంటున్నారు. అలా అయితే దేశంలోని సామాన్య ప్రజలు, చిన్న తరగతి పారిశ్రామికులు పీరియొక్క పరిస్థితి బాగు చెయ్యాలని కొన్ని చర్యలు తీసుకున్నది. ఒక సంస్థా అవలంబించింది. దీనికి ప్రజల సమ్మతి ఉందా లేదా అనే విషయం తెల్సుకోవలసిన సమయం ఆసన్నమైంది. అందుకనే ఈ ఎన్నికలు. అందుచేతనే వీటికొక ప్రత్యేక విశిష్టత ఉంది. ఒక విధానానికి, ఒక సిద్ధాంతానికి ప్రజలు అనుమతిస్తున్నారా లేదా అనే విషయం వారు విస్పష్టం చేయవలసి ఉంది. అని జిల్లా పరిషత్ భవనంలో జరిగిన తేనీటి విందులో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ మూలే వెంకట నారాయణ విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ డి. పెరుమాళ్ళు, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ, శాసన సభ్యులు, కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

శ్రీ మూలే వెంకట నారాయణ స్వాగతం చెబుతూ, ఇది వరలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఈ నియోజక వర్గం నుండి 1964 వోట్ల మెజారిటీతో మాత్రమే ఎన్నికయ్యారని, ఈ పర్యాయం 19000 వోట్లకన్నా ఎక్కువ మెజారిటీతో ఎన్నిక కాగలరని తమ విశ్వాసమని, పట్టణంలో కూడా ఇదివరకు 5 వేల వోట్లు మెజారిటీ వస్తే ఈ సారి 20 వేల వోట్లు మెజారిటీ రాగలదని అన్నారు.

రాష్ట్రానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వం తప్పక ఉండాలని చెబుతూ, మన జిల్లాలో వారి పాయాంలో తమ్మిలేరు ప్రాజెక్టు నిర్మాణం చురుగుగా జరుగుతోందని, చిన ఎడ్లగాడి నిర్మాణం పూర్తయిందని, పెదఎడ్లగాడి కూడా మంజూరు అన్నీ అయ్యాయని, వారే శంకుస్థాపన చేయవలసిందని కోరుకున్నామని అన్నారు. విద్యార్థుల వద్ద నుండి 25 లేక 30 లక్షల రూపాయలు స్థానికంగా సేకరించి ఇస్తామని, దాంట్లో ఏలూరులో విద్యార్థులు చదివేటట్టు వైద్య కళాశాల ఒకటి స్థాపించవలసిందిగా ముఖ్యమంత్రిని కోరామని, వారు దీనిపిసానుభూతితో పరిశీలిస్తామని వాగ్దానం చేశారని, ఏలూరులో మరొక జనసేవా మిల్లు, అవసరమని వారితో మనవి చేయగా, దాన్ని కూడా పై వారికి సిఫార్సు చేసే విషయం ఆలోచిస్తామని అన్నారని కూడా తెలిపారు.

శ్రీ అల్లూరి బాపిరాజు మాట్లాడుతూ దేశం కమ్యూనిస్టు ఆధిపత్యం క్రిందకు రాకుండా ఉండాలంటే ఇందిరాగాంధి నాయకత్వాన్ని, విధానాలను ప్రజలంతా బలపర్చాలని అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ సమాధానంలో జిల్లాలో జరిగిన అనేక ఉపయుక్త కార్యక్రమాలు మిత్రులు తెలియ పర్చారని, కాని వాస్తవ వాస్తవ్య అది కాదని, దేశం నేడు తమ కెదురవుతున్న లిష్ట భిన్న మార్గములలో ఏ మార్గము అనుసరించవలెనో తెల్సుకోవలసిన తరుణం ఆసన్నమైందని, ఆంధ్ర సామాన్య ప్రజానీకంలో అక్షరాస్యులు తక్కువైనా వివేకము. రాజకీయపరిజ్ఞానము చాలా పెరుగుస్థాయిలో ఉన్నదని, వారుతప్పక సరైన నిర్ణయం తీసుకోగలరని తమ విశ్వాసమని అన్నారు.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

—:o:—

కానాడలో పాత్రికేయ వాడ

జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు

కాకినాడ, జనవరి 24: చైర్మన్ శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగిన జిల్లాపరిషత్ సమావేశంలో 1971—72 బడ్జెట్ అంచనాలను ఆమోదించారు.

ప్రారంభ నిల్వ రు. 76.21 లక్షలు కాగా రాబడి రు. 231.33 లక్షలుగా చూపబడింది. ఖర్చు రు. 245.14 లక్షలు. ముగింపు నిల్వలు రు. 62—04 లక్షలు.

కాకినాడ—పిఠాపురం రోడ్డులో 50 ఎకరాల స్థలంలో జిల్లాపరిషత్‌వారు పారిశ్రామిక వాటికను ప్రారంభిస్తారు. అందు విమిత్తం ఏడు లక్షల రూపాయలు కేటాయించారు. మరి 12 జాతికోన్నత పాఠశాలల ఏర్పాటుకు పరిషత్‌వారు సిఫారసు చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ మొవలికంటి తిరుమలరావు వ్యక్తిగత సంతాపం వ్యక్తపరుస్తూ వీర్మానం చేశారు.

సభ్యుల నూరారానికి పరిషత్ అధ్యక్షులు క్షుణ్ణంగా తెలిపారు. హరిజనవాడలలో ప్రాథమిక పాఠశాలల భవనాల నిర్మాణం చేయాలని పంపించిగా సమితి అధ్యక్షులను కోరారు. నిర్మాణ వ్యయంలో సగం ఖర్చు నిధులనుండి భరిస్తామన్నారు. అందు నిమిత్తంగాని లేదా కమ్యూనిటీపన్నుకోసం గాని రు. 168000లు కేటాయించారు. స్వ.వి

ప్రజాసమితి నిరయాల్లో విద్యార్థుల ప్రాతినిధ్యం

వరంగల్లు సమావేశంలో తీర్మానం

(స్వకీయ విలేఖరి)

వరంగల్, జనవరి 24: శ్రీ ఎస్.నరహరి అధ్యక్షతన వరంగల్ నగర విద్యార్థుల సమావేశాన్ని వరంగల్ విద్యార్థి కార్యాచరణ సంఘం ఎన్నుకున్నారని, వరంగల్ విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ ఎస్. సత్యనారాయణ తెలియజేస్తున్నారు.

విద్యార్థి కార్యాచరణ సంఘం స్వతంత్రమైన రాజకీయేతరమైన వ్యవస్థ అని వరంగల్ లోక్‌సభ స్థానానికి అభ్యర్థిని నిర్ణయించేముందు ఈ సంస్థను సమాలోచించాలని తీర్మానించారు.

ప్రజాసమితి విలిపే అభ్యర్థి ఈ సంఘానికి అంగీకార యోగ్యం కాకపోతే మరో అభ్యర్థికి మద్దతు ఇచ్చే హక్కు విద్యార్థి కార్యాచరణ సంఘానికి ఉంటుంది అని కూడా పేర్కొన్నారు.

తెలంగాణా శ్రేయస్సు, హక్కులు వగైరాలకు సంబంధించి ఎటువంటి నిర్ణయానైనా తీసుకొనేటానికి ముందు విద్యార్థులను వారి అభిప్రాయాలను కోర్కులు తీసుకొనుటకై కార్యాచరణ సమితి స్థానం ఇవ్వవలెనని తీర్మానించారు.

తనెలాగ్రరులో వరంగల్ విద్యార్థి సమస్య కార్యాచరణ సంఘం నిర్మయించింది.

ఈ క్రింది వారు వరంగల్ విద్యార్థి కార్యాచరణ సంఘంకు ఎన్నికైనారు:

అధ్యక్షుడు: శ్రీ ఎస్. సత్యనారాయణ ఉపాధ్యక్షులు: శ్రీ బి. జెపన్‌రావు, బి. రమోత్తమ రెడ్డి, పి. ఎస్. సురేందర్‌రెడ్డి, బి. మంత్రి తెంగర, ఎ.మోహన్, కుమారి సుతోష ప్రధాన కార్యదర్శి: శ్రీ టి. సిద్దుల, సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఎ. నాథన్‌రావు, పిక్‌అప్‌నైజర్: శ్రీ కె.రాజిరెడ్డి, కోశాధ్యక్షుడు: శ్రీ కె. వసీత రావు

కవితాగోష్ఠి

వరంగల్, జనవరి 24: వరంగల్ జిల్లా రచయితల సంఘం తరపున సంక్రాంతి కవితా గోష్ఠి జరిగింది. డా: కేతవరపు రామకోటి శాస్త్రి అధ్యక్షతన సహించారు. అచార్య బి. రామరాజు ప్రారంభోత్సవం చేశారు. రచయితల సంఘం కార్యదర్శి డా: సుప్రసన్న స్వాగతం చెప్పారు.

క్రియుతులు దొర్బల విశ్వనాథశర్మ, సేర్వాకం జగన్నాథం, లక్ష్మణమూర్తి, రాధా వేంద్రరావు, సోలారి ఆంజనేయప్రసాద్, జగన్నాథాచారి, బాణాలరామకవి, భవిడిపాటి కృష్ణమూర్తి, రావిరి ఉమామహేశ్వరరావు, భండారు ఉమామహేశ్వరరావు, సి. వి. కృష్ణారావు, సల్లా రామకోటార్య, ఇందుర్తి ప్రభాకర్, పుదూరి సురేంద్రనాథ్, రామాచంద్రమపులి, శీలారాజేశం ప్రభృతులు తమ కవితలు చదివారు.

గోష్ఠిని జయప్రదం చేసినందుకు కవులకు సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. ఎస్. ఆచార్య కృతజ్ఞత తెలిపారు. (స్వ.వి.)

—:o:—

హుజూరునగర్ భూమి తనఖా బ్యాంకు

హుజూరునగర్, జనవరి 24: హుజూరునగర్ ప్రాథమిక భూమి తనఖా బ్యాంకు మేనేజింగ్ కమిటీ సమావేశం శ్రీ కె. వెన్నయ్య అధ్యక్షతన జరిగింది. అభివృద్ధి బుణాల కింద రు. 178340 లు మంజూరు చేశారు. అభివృద్ధి బుణాలకోసం రెండుకోట్ల 11 లక్షల రూపాయలు యిచ్చినట్టు అధ్యక్షుడు తెలియజేశారు. ఒక జీపును కరీదు చేయాలని నిర్ణయించారు.

—:o:—

మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి 25 న ఆలేరు బోనగిరి, రామన్న పేట వెడతారు. 27 న మోతుకూరు, ఎర్రపాడు, 28 న అక్కడనుంచి నూర్యాపేట వెళ్లి, 29 న నల్గొండ, మిర్యాలగుడ, హుజూర్ నగర్, దేవరకొండ, నల్గొండ సందర్శించి, రాజధానికి చేరతారు.

• • •

మంత్రి శ్రీ రాజ వరసింహ 27 న నాలగుణ జిల్లా వెళ్లి రాత్రివికి రాజధానికి తిరిగి వస్తారు.



ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి కర్నూలు తాలూకా నర్సాపురం గ్రామంలో పంచాయతి సమితి లోకల్ ఫండ్ ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేసినప్పుడు తీసిన ఈ చిత్రంలో జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎం. లక్ష్మీకాంతారెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి, శ్రీ కె. వేణుగోపాలరెడ్డి, శ్రీ వై. వెంకటరెడ్డి గార్లనుకూడా చూడవచ్చు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమండలుల సమావేశాలు

రాజమండ్రి, జనవరి 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య మండలుల సమావేశాలు జనవరి 31 ఫిబ్రవరి మొదటి తేదీలలో ఇక్కడ జరుగుతాయి. రాజమండ్రి వాణిజ్య మండలి రజతోత్సవాలు కూడా అప్పుడే జరుగుతాయి.

రాజమండ్రి వాణిజ్యమండలి భవనానికి మరమ్మత్తులు వగైరా కార్యక్రమాలకు ధర్మదాయ మంత్రి శ్రీ రుద్రరాజ రామలింగరాజు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆర్థికమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, సమావేశాలకు ప్రారంభోత్సవం చేస్తారు. కార్మికమంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి రజతోత్సవ సావనీరును ఆవిష్కరిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఫిబ్రవరి మొదటి తేదీ సమావేశంలో ప్రసంగిస్తారు. రాష్ట్ర సమాన్య అధ్యక్షులు శ్రీ ఎ. ఎం. జాఫ్, అదోనికి చెందిన శ్రీ టి. జి. తిమ్మయ్యచెట్టిలు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు వాణిజ్యవేత్తలు సమావేశాలలో పాల్గొనగలరని రాజమండ్రి వాణిజ్యమండలి కన్వీనర్ శ్రీ ఎ. సి. వై. రెడ్డి తెలియజేస్తున్నారు.

120 వాణిజ్య మండలులకుచెందిన 500 మంది ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరుకాగలరని భావిస్తున్నారు. స్వ.వి.

—:o:—

ప్రజల అభీష్టం గ్రహించడానికి సంయుక్త ఎన్నికలు

రసారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నిజామాబాద్, జనవరి 24: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి మొన్నటికిక్కడ కాంగ్రెస్ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

కాంగ్రెస్ కార్యకర్తల నుద్దేశించి ప్రసంగిస్తూ, పైరుపచ్చ విప్లవాన్ని ప్రోత్సహించడానికే మధ్యంతర ఎన్నికల నిర్ణయం జరిగిందని తెలియ జేశారు. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అనుసరించే ప్రగతిశీలక విధానాలను ప్రజలు సమర్థిస్తున్నారా లేదా అన్న విషయం తెలుసుకొనడం కూడ ఎన్నికల లక్ష్యమన్నారు.

ప్రధానికి అడ్డంకులు తెచ్చిపెట్టి, సోషలిస్టు కార్యక్రమాలను స్తంభింప చేయడమే ప్రతిపక్షాల మహాత్తరం కూటమి ప్రధాన లక్ష్యమని శ్రీ నరసారెడ్డి చెప్పారు.

రాష్ట్ర విభజన జరిగితే ఆర్థిక కార్యక్రమాలు, ఉద్యోగాల కల్పన మొదలైనవి సాధ్యం కావని, అందువల్ల ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ప్రయోజనకరం కాదని, శ్రీ నరసారెడ్డి అన్నారు.

రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ, మధ్యంతర ఆర్థిక విధానాలు అమలు పర్చడానికి రాజ్యాంగాన్ని సవరించడం అవసరమని చెప్పారు.

నిజామాబాద్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీరాజారెడ్డి, శాసన సభ్యుడు శ్రీ కె. వి. గంగాధర్, డాక్టర్ కె. వి. రెడ్డి, లోక్ సభకు కొత్త కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామగోపాలరెడ్డి కూడా ప్రసంగించారు.

—:o:—

సంగారెడ్డి ఫల పరిశోధన కేంద్రం

మంత్రుల సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

సంగారెడ్డి, జనవరి 24: మైసూరు రవాణా మంత్రి శ్రీ మహమ్మద్ ఆలీ, ఆంధ్రప్రదేశ్ మహిళా సంక్షేమ మంత్రి శ్రీమతి రోడామిస్త్రీలు సంగారెడ్డి వద్దగల ఫల పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. వివిధ రకములయిన ఫలాలు, పరిశోధనల విషయం అధికారి ఇన్‌ఛార్జి శ్రీ ఎం.ఎస్. సంపత్ వివరించారు.

మ్యూజియంను తిలకించి మంత్రులు ప్రశంసించారు. ఇలాంటివి రైతులకు ప్రయోజనకరంగా ఉంటాయన్నారు.

జిల్లాలో చూడదగిన ప్రదేశాల అభివృద్ధిని గురించి కలెక్టరు శ్రీ చక్రవర్తితో శ్రీమతి రోడామిస్త్రీ చర్చించారు. రతలవారీ కార్యక్రమంలో పోచారం సరస్సువంటి వాటినిఅభివృద్ధి పరుస్తామని హామీ యిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ - పబ్లిక్ వర్క్స్ శాఖ

టెండరు నోటీసు నెం. 218ఎం. తేది 18—1—71

ఈ క్రింద వివరించిన పనులకు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. అనంతపురం సర్కిల్, అనంతపురం వారికి అనంతపురం నందుగల ఆఫీసునందు 30—1—71 తేదీ సాయంకాలము 3 గం. వరకు సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడినవి మరియు పై తరగతి కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి.

నెం.	జిల్లా, తాలూకా	పనుల వివరము.	డిపాజిట్ చేయవలసిన సొమ్ము	టెండరు నోటీసు అమ్మకపు తేదీ	టెండరు దాఖలు చేయవలసిన తేదీ	టెండరు విప్పబడు తేదీ	టెండరు ఫారము వెల
1.	కర్నూలు	హాచ్చర్లి డిస్ట్రిబ్యూటరీ నుండి గబ్బహళ్లి వరకు [0/0 కి.మీ. నుండి 2.37 కి.మీ. దూరము] డబ్ల్యు. బి. యస్. రోడ్ నిర్మించుట.	రు. 2750/— [రెండు వేల ఏడువందల యాభై రూపాయలు]	25—1—71 నుండి 29—1—71 వరకు [ఆఫీసు పనిచేసే రోజులలో రెండు దినములు కలవు]			రు. పై 30—90
2.	"	కోగిలతోటనుండి సిద్ధాపురం గ్రామము వరకు [0/0 కి.మీ. నుండి 5.2 కి.మీ. దూరము] డబ్ల్యు. బి. యస్. రోడ్ నిర్మించుట.	రు. 4500/— [నాలుగువేల బదువందల రూపాయలు]				30—90
3.	" "	సిద్ధాపురం గ్రామం నుండి గూళ్యము గ్రామం వరకు [0/0 కి.మీ. నుండి 4.5 కి.మీ. దూరము] డబ్ల్యు.బి.యం.రోడ్ నిర్మించుట.	రు. 4200/— [నాలుగువేల రెండు వందల రూపాయలు]				30—90
4.	" అవదాని	14/2+370 మైలు సిరిగుప్ప—ఆదవాని రోడ్ నుండి హాచ్చర్లి డిస్ట్రిబ్యూటరీ వరకు [0/0 నుండి 4.38 కి.మీ. దూరము] డబ్ల్యు. బి. యం. రోడ్ నిర్మించుట.	రు. 6500/— [ఆరువేల ఐదువందల రూపాయలు]				30—90
5.	" శ్రీకొండ	పైరవాడి గ్రామంనుండి పెద్దనెలటూరు గ్రామం వరకు [0/0 నుండి 7.7 కి.మీ. దూరము] డబ్ల్యు. బి. యం. రోడ్ నిర్మించుట.	రు. 2900/— [రెండు వేల తొమ్మిది వందల రూపాయలు]				30—90
6.	" ఎమ్మిగనూర్	ఆల్వాల గ్రామం నుండి ఎనిగబాల గ్రామం వరకు [0/0 నుండి 3/0 కి.మీ. దూరము] డబ్ల్యు. బి. యం. రోడ్ నిర్మించుట.	రు. 5000/— [ఐదువేల రూపాయలు]				30—90
7.	" "	ఎనిగబాల గ్రామం నుండి దైవందిన్న గ్రామం వరకు [0/0 నుండి 3.2 కి.మీ. దూరము] డబ్ల్యు. బి. యం. రోడ్ నిర్మించుట.	రు. 4300/— [నాలుగువేల మూడు వందల రూపాయలు]				30—90
8.	" ఆలూరు	చిన్న తుంబళము చెరువునకుపోవు వాగునకు అడ్డముగా నుంకేశ్వరి గ్రామం వద్ద అనకట్టు నిర్మించుట.	రు. 3300/— [మూడువేల మూడు వందల రూపాయలు]				30—90

1. రూ. 30 [ముప్పది రూపాయలు] P. W. III అదర్ రిమిటెన్స్ టు ది క్రెడిట్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి. బి. పి. డివిజను ఆదోనివారి ఖాతాకు చెల్లించవలెను.
2. 0—90 [తొంభై పైసలు] XII ఎ. జనరల్ సేల్స్‌టాక్స్ ఖాతాకు చెల్లించవలెను.
3. కాంట్రాక్టు ఫారం—నె2. [K2]
4. ప్రతి టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్ జతపరచవలెను.

[సం] యం. హనుమంతరెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. అనంతపురం సర్కిల్.

దినఫలం

మేషం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. భరణీనక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృషభం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆశ్లేషానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మిథునం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. పునర్వసు నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కర్కాటకం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆశ్లేషానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

తుల: వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. స్వాతీనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృశ్చికం: వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అనూరాధానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

ధనుస్సు: మీ వాక్చక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణాలు చేస్తారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం: కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన ఆటంకాలు కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఆరోగ్యం బాగా ఉండదు. దైవకార్యాలు నెరవేరుతాయి. ధనిష్ట నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం: రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సామాజిక సమస్యలు లాభిస్తాయి. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం: స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

— మహేష్

భూతన వ్యవహారాలకు: జనవరి 25 సోమవారం—ఉదయం గం 9.56 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది కాదు. 26 మంగళవారం—తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: జనవరి 25 సోమవారం—ఉదయం గం 9.56 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. (ఉత్సవాలయాగం మంచిదికాదు.) 26 మంగళవారం—తిథి మంచిదికాదు. నక్షత్రం సామాన్యం (మాగుబయోగం మంచిది.)

(వర్జ్యములు, దుర్ముహూర్తములు, గమనించవలెను.)

జన్మదినఫలం: జనవరి 25 గ్రహబలం అనుకూలంగా ఉంది. వృత్తి వ్యాపారాల్లో బుద్ధివరకు యేవో కారణాలవల్ల నిధిని పెంచుట వ్యవహారాలను యిబ్బందులు లాభదాయకంగా పూర్తి చేయగలరు. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. తీర్థయాత్రలు చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

25-1-71 సోమవారం

శక. సం. 1893 మాఘ మాసం 5

మేషం

వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. భరణీనక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

వృషభం

కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో ఎవరిపై విశ్వాసం నమ్మడం తగదు. ప్రయాణాల్లో ప్రయాసలు కలుగుతుంది. మృగశిరానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ప్రయాణంగల పరిచయాలు యేర్పడతాయి. సహకారకాల్లో పాల్గొంటారు. ఆర్ద్రానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఆశ్లేషానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

వృత్తిలో నూతనావకాశాలు ఏర్పడతాయి. ఆరోగ్యం బాగుంటుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి ఎక్కువగుంది. ప్రయాణాలు చేస్తారు. పుబ్బానక్షత్ర జాతకులకు మాత్రం బాగుంటుంది.

కన్య

సామాజికపరమైన విషయాలు కూడా మీరు ఎంతో శ్రద్ధ వహించవలసి వస్తుంది. దైవకార్యాలు నెరవేరుతాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాప్తిలభించగలదు. చిత్తానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

ఈ దినం మీ కార్యక్రమాలు చురుగుగా సాగుతాయి. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. స్వాతీనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృశ్చికం

వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అనూరాధానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

ధను

విజయవాడ నక్సలైటు కేసు

నవాతనరావు త్యం

విజయవాడ, జనవరి 24: శ్రీ పి. ఎల్. నవాతనరావు తన సాక్ష్యంలో శ్రీకాకుళం జిల్లాలో మార్క్సిస్టు పార్టీలో పని చేస్తున్న శ్రీయుతులు వెంక ాపు సత్యనారాయణ, వాడరి తేజేశ్వరరావు 1968 లో పార్టీనుండి బయటికి వచ్చి శ్రీ తరిమెలనాగిరెడ్డి పార్టీలో చేరారన్నారు. 1968 జూన్‌లో వారు పశ్చిమబెంగాల్ నక్సలైట్ నాయకుడు శ్రీకాకు మజూమ్‌దార్ పార్వతీపురం తాలూకా గంగన్నదొర పేట గ్రామంలో కలుసుకుని ఆంధ్రలో నక్సలైట్ ఉద్యమం నిర్వహించాలని నిశ్చయించుకుని మొట్టమొదటిగా శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం తాలూకాలో ప్రారంభించారన్నారు.

మామిడి అక్కంశెట్టి, ఆదిభొట్ల కైలాసం పంచాగ్నుల కృష్ణమూర్తిగార్లను కలుపుకుని ఒక జిల్లా సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారని కృష్ణమూర్తిని పశ్చిమబెంగాల్ కమిటీతో సంబంధం పెట్టుకోటానికి, వాడరి తేజేశ్వరరావు కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో కార్యకర్తలను చేర్పించటానికి నియమించబడ్డారని పేర్కొన్నారు.

పార్వతీపురం తాలూకా ఏజన్సీప్రాంతమైన ఎల్లగ్రామాన్ని మొట్ట మొదటి సారిగా తరువాత లంజేడు గ్రామాన్ని దాడి చేశారన్నారు. నక్సలైట్లు పెదకర్జగ్రామంలో వున్నారని తెలిసి 30 మంది పోలీసు సిబ్బంది తో తాము అక్కడికి వెళ్ళామని అక్కడ 2500 మంది నక్సలైట్లు తుపాకులు విల్లంబులు ధరించి తనమీద, తన భార్య మీద తుపాకులు కాల్చారన్నారు. వారిలో 102 మందిని అరెస్టుచేసి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నందు వల్ల వెంకటాపు సత్యనారాయణ తన దోపిడి చర్యలను కొంతకాలం విరమించాల్సి వచ్చిందని తరువాత కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల కార్యకర్తలతో మరల కార్యక్రమం కొనసాగించారన్నారు. దోపిడి కార్యక్రమమేకాక హత్యాకార్యక్రమంకూడా ప్రారంభించి ఒక పోలీస్‌కానిస్టేబుల్‌ను హత్య చేశారన్నారు. ఈ విధంగా పోలీసు ఉద్యోగులను హత్య చేయటం వారి వద్ద ఆయుధాలను స్వాధీనం చేసుకోటం తద్వారా పోలీసు అధికారులను నాశనంచేసి, అధికారం చేజిక్కించుకోవాలని వారి ఆశయం అని వివరించారు.

చార్జ్ షీటు

ఈ పది మంది ముద్దాయిలపై దాఖలు చేయబడిన చార్జ్‌షీటులో బొందలపాటి విష్ణు కుమార్, కూనపులి నారాయణరావు, తిప్పాని వెంకటరావు యిక్కడ లబ్బీపేటలో దేడ్డా రామారావు గృహంలో సమావేశమై ధన వంతులైన భూస్వాములను హత్యచేసి, వారి ఆస్తి దోపిడి చేయటం ద్వారా ప్రభుత్వాన్ని పడగొట్టాలని కుట్ర పన్నారనిపేర్కొనబడింది. శ్రీకాకుళం జిల్లాలో గిరిజనులు సాగిస్తున్న సాయుధ పోరాటంలో పాల్గొన్నారని తిప్పాని వెంకటరావు మిగతా ముద్దాయిలను చెప్పారు. మండుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలు సేకరింపబడింది.

ఉ: 20.8.69న మొదటి 7 గురు ముద్దాయిలు కొత్తపేటలో బోరాకొండలరావు యింట్లో సమావేశమై విప్లవకుమార్‌తనతో అబ్బయిరెడ్డి, తేళ్ళ కృష్ణమూర్తి, బిలాల్ ఖాన్, గోగినేని పాండు రంగారావుతో శ్రీకాకుళం తీసుకుని పోవాలని నిశ్చయించుకుంటే విషయం చేశారు. ఆ ప్రకారం మొదటి 6 ముద్దాయిలు 21న తేదీ ఉదయం 4—30 గంటలకు మూడు రిక్షాలలో బయలుదేరి విజయవాడ స్టేషన్ పశ్చిమవైపు బుకింగ్ ఆఫీసుకు చేరుకున్నారు. 6వ ముద్దాయి కూనపులి నారాయణరావు శ్రీకాకుళంరోడ్డుకు 5 టికెట్లుకొని మొదటి 5 ముద్దాయిలకు యిచ్చాడు.

ఈ విషయం విజయవాడ పోలీసులకు తెలిసి వారుతెల్లవారు రూమున 4—30కు విజయవాడ రైల్వేస్టేషన్ పశ్చిమబుకింగ్ ఆఫీసుదగ్గరకు వెళ్ళి ముద్దాయిలనందరిని పట్టుకొని వారివద్దనున్న సామాన్ల స్వాధీనం చేశారని అందులో వివరించారు.

స్వాధీనం చేసుకున్నవాటిలో రివాల్వరు, మందుగుండు సామాను, పేలుడు పదార్థాలు వున్నాయని వివరించారు.

ఐఎన్ మర్చంట్స్ అసోసియేషన్

నూతన కార్యోద్యోగుల ఎన్నిక

విజయవాడ, జనవరి 24: విజయవాడ జిరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్స్ అసోసియేషన్‌కు నూతన సంవత్సరానికి శ్రీయుతులు గుండు నారాయణస్వామి (అధ్యక్షులు) పి.హెచ్. సత్యనారాయణ, కె. ఎల్. హనుమంతరావు (ఉపాధ్యక్షులు), పూరం శివరామకోటి (కార్యదర్శి) తడికమళ్ల సీతారామయ్య, పురిపాటి వెంకటేశ్వర్లు (సంయుక్త కార్యదర్శులు) తాడేపల్లి రామకోటేశ్వరరావు (కోశాధికారి)గా ఎన్నికైనారు. మరో 14 మంది కార్యవర్గ సభ్యులుగాను, సలహాదారు మహాసభ సభ్యులుగాను ఎన్నికైనారు.

శ్రీ కనిగిచర్ల శేషయ్య అధ్యక్షతన సంఘ సమావేశం జరిగింది.

శ్రీయుతులు పూరం శివరామకోటి, కొలిసెట్టి హనుమయ్య, గుండు నారాయణస్వామి ప్రసంగించారు.

యుగోస్లావ్ డీనార్ విలువ మార్పు

బెల్‌గ్రేడ్, జనవరి 24: యుగోస్లావియా మూలకం డీనార్ విలువను మార్పు చేస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది. కొత్త మూలకం రేటు ప్రకారం అమెరికన్ డా. 15 డీనార్లు వుంటాయి. లోగడ ఈ రేటు 12.50 డీనార్లుగా వుండేది.

ఈనెల 12 వ తేదిన అక్కడ జరిగిన అఖిలభారత అడ్వాన్స్‌డ్ వైద్య కళాశాల రెండ్రోజుల సెంట్రల్‌లో నిర్వహించగా, నిర్వహించగా ఎన్నికయిన శ్రీయుతులు (ఎడమ నుండి కుడికి) వినోద్ అబ్రహాం మద్రాసు మెడికల్ కళాశాల రెండవవారు శ్రీ టి. సత్యనారాయణ గుంటూరు వైద్య కళాశాల.

ప్రజాస్వామ్య ఫ్రంట్ సమన్వయ సంఘం సమావేశం వాయిదా

బీహార్ ప్రతినిధులు రాని కారణం

న్యూఢిల్లీ, జనవరి 24: అనుకున్న ప్రకారం బీహారు రాష్ట్రం నుండి ప్రతినిధులు రానందున నిన్న జరుగవలసిన నాలుగు పార్టీల ప్రజాస్వామ్య ఫ్రంట్ సమన్వయ సంఘ సమావేశం నిన్న యిచ్చట జరుగలేదని ఫ్రంట్ ప్రతినిధి పేర్కొన్నారు.

సమన్వయ సంఘం సమావేశం నేటి ఉదయం జరుగుతుంది.

బొంబాయి దక్షిణ నియోజకవర్గం నుండి పోటీకి నిలబెట్టిన సంస్థా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పాటిల్ నిన్న యిచ్చటకు వచ్చి పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను కలుసుకొన్నారు.

దక్షిణ బొంబాయి నుండి శ్రీ పాటిల్ పోటీ చెయ్యాలా, లేక ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ఫెర్నాండెస్ పోటీ చేయాలా అనే అంశాన్ని సమన్వయ సంఘం నిర్ణయించవలసి ఉన్నది.

నేటి ఉదయం బీహార్ నుండి తమ తమ ప్రతినిధులు సమావేశానికి పోయారు కావటం అసమావాస్యదమని జనసంఘం, ఎస్. ఎస్. పి. వర్గాల వారు చెబుతున్నారు.

బీహారులో జనసంఘం నాయకులు ఇంకా సంస్థా కాంగ్రెసుతో సీట్ల సర్దుబాటుకు చర్చలు సాగిస్తున్నారని, యీ చర్చలలో ఇంతవరకు ఎస్. ఎస్. పి. చేరనే లేదనీ తెలుస్తున్నది.

ఫ్రంట్‌లో సంక్షోభం నిర్మాణమైందన్న వార్తలను సంస్థా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా ఖండించారు.

తమకు తెలిసినంతవరకు సమన్వయ సంఘ సమావేశం నేటి ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

బెంగాల్‌లో మార్చి 10న పోలింగ్

న్యూఢిల్లీ, జనవరి 24: పశ్చిమబెంగాలులో లోక్‌సభకు, శాసనసభకు ఎన్నికలు మార్చి 10వ తేదీన జరుగుతాయని ఎన్నికల కమిషనర్ శ్రీ సేన్‌వర్మ నిన్న ప్రకటించారు.

ఒరిస్సాలో లోక్‌సభకు శాసనసభకు ఎన్నికలు మార్చి 5న జరుగుతాయనకూడా ఆయన తెలిపారు.

సుప్రీంకోర్టు తీర్పు యిచ్చేలోగా తమ పార్టీకి ఇంకో ఎన్నికల చిహ్నాన్ని కేటాయించవలసిందిగా సంస్థా కాంగ్రెసువారు పంపిన దరఖాస్తు తమ కార్యాలయానికి అందిందనీ అయితే దానిని తాము ఇంకా చూడలేదనీ శ్రీ వర్మ అన్నారు.

ఇటీవల జరిగిన ఉపఎన్నికలలో ఉభయ కాంగ్రెసు పార్టీల అభ్యర్థులకు కరకరాల చిహ్నాలు కేటాయించిన పద్ధతి బాగా అమలు జరిగిందని, బాలట్ పత్రాలపై శ్రీ జగ్జీవన్ రామ్ నాయకత్వాన గల కాంగ్రెసు, శ్రీ నిజలింగప్ప నాయకత్వానగల కాంగ్రెసు అన్న పేర్లు అచ్చు వేయించిన పద్ధతి బాగా పని చేసిందని ఆయన వివరించారు.

ఉస్మానియా యూనివర్శిటీ మొత్తం ఆస్తులు తాకట్టు

హైదరాబాద్, జనవరి 24: తన ఆస్తులన్నింటిని తాకట్టుపెట్టి ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్ స్టేటు బ్యాంకు నుండి 30 లక్షల ఓవర్ డ్రాఫ్టు తీసుకొన్నది.

నిన్న సాయంత్రం యిచ్చట జరిగిన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో వైస్ చాన్సలర్ డా. రావాడ సత్యనారాయణ పై విషయం చెప్పుకొచ్చారు.

నిన్న స్నాతకోత్సవంలో సుమారు 12500 మంది పట్టభద్రులు పట్టాలు తీసుకున్నారు.

గుంటూరు జిల్లా తెలుగు రచయితల సదస్సు

విజయవాడ, జనవరి 24: గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం ఆధ్వర్యాన ఫిబ్రవరి 14వ గుంటూరులో జిల్లా తెలుగు రచయితల సదస్సును జరపనున్నట్లు విశ్వనాథ సత్యనారాయణ తెలిపారని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం జనరల్ సెక్రటరీ శ్రీ గరికిపాటి రామారావు ప్రకటించారు.

గుంటూరు జిల్లాకు చెందిన తెలుగు రచయితలు తమ తమ చిరునామాలు గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం, అక్కినేని కార్యదర్శి శ్రీ టి. లక్ష్మీనరసింహం, రైల్వే స్టేషన్, గుంటూరు—1కు తెలిపి నమోదు చేసుకోవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

నేషనల్ లిథో ఎంప్లాయీస్ యూనియన్

విజయవాడ, జనవరి 24: నేషనల్ లితో ఉద్యోగుల యూనియన్, విజయవాడకు శ్రీయుతులు ఎల్. ఇ. ప్రసాద్ (అధ్యక్షులు), కె. సి. జయరాం నాయుడు (ఉపాధ్యక్షులు), చేవూరి కోటేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి), డి. సుబ్బారావు (సంయుక్త కార్యదర్శి), కె. నాగభూషణం (కోశాధికారి)గా ఎన్నికైనారు.

శ్రీయుతులు ఎ. కృష్ణస్వామి నాయుడు, ఎస్. వజిని, ఎ. రామబ్రహ్మం, ఎస్. సుబ్బ, కె. సుబ్బరాజు, కె. రామారావుగారలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

మున్సిపల్ కవున్సిలర్ శ్రీ రాజారి సుస్తాన్ రావు అధ్యక్షతన నేషనల్ లితో ఎంప్లాయీస్ యూనియన్ ద్వితీయ వార్షికోత్సవం జరిగింది.

శ్రీ చేవూరి కోటేశ్వరరావు నివేదికను సమర్పించారు.

విజయవాడ న్యాయవాదుల సంఘం

నూతన కార్యోద్యోగుల ఎన్నిక

విజయవాడ, జనవరి 24: విజయవాడ న్యాయవాదుల సంఘానికి శ్రీయుతులు అన్నే రామకోటయ్య (అధ్యక్షులు), హరి అనంత పద్మనాభశాస్త్రి (ఉపాధ్యక్షులు), అయ్యారి సీతారామారావు (కార్యదర్శి), గానుగపాటి వెంకటరామయ్య (సంయుక్త కార్యదర్శి), ఎ. శ్రీనివాసరావు (లైబ్రేరియన్)గా ఎన్నికైనారు. శ్రీయుతులు ఎ. విఠల్‌రావు, బి. వి. కుటుంబరావు ని. రామయ్య, టి. హనుమంతరావుగారలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

విజయవాడ, జనవరి 24: గుజరాతి మండలికి విజయవాడ శ్రీయుతులు రమ్జాలాల్ డి పి (అధ్యక్షులు), పరంతేలాల్ గాంధి (ఉపాధ్యక్షులు), అమృతలాల్ ఎస్. షా (కార్యదర్శి), కృష్ణ ప్రసాద్ ఖన్ (సంయుక్త కార్యదర్శి), స్వర్గాహర్‌లాల్ జరలాల్ మెహతా (కోశాధికారి)గా ఎన్నుకోబడ్డారు. శ్రీయుతులు సరైత్‌లాల్ ఎన్. జేశాయ్ జయంతిలాల్ రామ్‌జి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

కృష్ణా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ

నూతన పాలక వర్గం ఎన్నిక

విజయవాడ, జనవరి 24: 18వ తేదీన విజయవాడ నందలి వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయములో కృష్ణాజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ (విజయవాడ)కు నూతన పాలకవర్గము ఎన్నిక ఏకగ్రీవముగా జరిగినది.

సర్వశ్రీ అడుసుమల్లి సూర్యనారాయణరావు, ఎం. ఎల్. ఎ. అధ్యక్షులుగాను కామినేని వెంకయ్య ఉపాధ్యక్షులుగాను, లింగంనేని పెద కుటుంబరావు కోశాధికారిగాను, పిన్నమనేని వేణుగోపాలరావు, డా. వేమూలపల్లి వెంకటేశ్వరరావు, పుట్టగుంట అంజయ్య, అడిదం కనక వీరభద్రరావు, ఉండెమొదలు నాగభూషణం, మామిడి శేషయ్యగారలు డైరెక్టర్లుగాను ఎన్నికైనారు.

శ్రీ బాలకృష్ణమూర్తి, డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్ ఎన్నికలు నిర్వహించినారు.

హైకోర్టు వారు లోగడ ఎన్నికల ఫలితము లను ప్రకటించుట నిలుపుదల చేయూ తీర్పు ఇచ్చిన పై ఉత్తర్వులను రద్దు పరచిన ఫలితముగా 18వ తేదీన ఎన్నికల ఫలితములను ప్రకటించడం జరిగినది.

సెలకు రు. 70 లు తాత్కాలిక సహాయం

రైల్వే మజ్దూర్ యూనియన్ నిరసన దినోత్సవ తీర్మానం

విజయవాడ, జనవరి 24: 1.2.69 నుండి నెలకు 70 రూపాయల తాత్కాలిక సహాయం యివ్వాలని మూడవ వేతన కమిషనులో కార్మిక ప్రతినిధులకు స్థానమివ్వాలని, అనుకూల కనీస వేతనము చెల్లించాలని కోరుతూ యిక్కడ దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నిరసన దినోత్సవ సభలో తీర్మానించారు.

పోస్టల్ లైన్ బ్రాంచి అధ్యక్షులు శ్రీ మస్తాన్‌ఖాన్ అధ్యక్షత వహించిన యీ సమావేశంలో సి. హెచ్. శ్రీహరిరావు, కె. జి. వడివేలు, జి. ఎస్. శామ్యూల్ ప్రసంగించారు. శ్రీ అబ్దుల్‌లతీఫ్ వందన సమర్పణ చేశారు. శ్రీ ఆర్. గోపాలరావు స్వాగతం పలికారు.

గుంటూరు సుబ్బారాయుడు మృతి

కాఫీ కిరాణా మర్చంట్సు అసోసియేషన్ సంతాపం

విజయవాడ, జనవరి 24: విజయవాడ కాఫీ, కిరాణా మర్చంట్సు అసోసియేషన్ సభ్యులు శ్రీ గుంటూరు సుబ్బారాయుడు (కృష్ణరాయబాగు) అకాల మరణానికి అసోసియేషన్‌వారు తమ కృతజ్ఞతలతో శ్రీ వల్లభోతు శ్రీరామమూర్తి అధ్యక్షతన సమావేశమై సంతాప తీర్మానం చేశారు.

వారి ఆత్మకు శాంతి సమకూర్చాలని మనస్సునందు రెండు నిమిషాలు ప్రార్థనలు చేశారు.

గుమ్మిడిదల, మలాదిల మృతికి రాజమండ్రిలో సంతాపం

రాజమండ్రి, జనవరి 24: గుమ్మిడిదల సుబ్బారావు, మల్లాది ఫణిభూషణరావుల మృతికి రాజమండ్రి పత్రికా రచయితలు సంతాపం వ్యక్తపరచారు. శ్రీ ఆర్. బి. వెంట్రాల అధ్యక్షతన సమావేశమై సానుభూతిని వ్యక్తపరుస్తూ తీర్మానం చేశారు. (స్వ. వి.)

దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ

విజయవాడ, జనవరి 24: దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ కార్యవర్గం ఇక్కడ సమావేశమై దేశవ్యాంత రైల్వే ఉద్యోగుల జీతాలను ఒకేమాదిరిగా సమన్వయం చేయాలని కోరుతూ తీర్మానించారు.

రైల్వే బోర్డు బ్యూటులో జరిగిన ఇటీవల జరిగిన సభలో ఎంప్లాయీస్ సంఘాన్ని బలపరుచుటకుగా విజ్ఞప్తి చేశారు. రైల్వే వారందరిలో సాధారణ విజ్ఞప్తులతో ఎలిమెంటులుగా రైల్వే వారు.

'అథ్లెటిక్ క్లబ్'

విజయవాడ, జనవరి 24: విజయవాడ అథ్లెటిక్ క్లబ్ శ్రీయుతులు బంధ్యాల శంకర్ (అధ్యక్షులు), పి. సత్యనారాయణ, ఎం. బాలస్వామి (ఉపాధ్యక్షులు) ప్రభాకర్ శెట్టి, (ప్రధాన కార్యదర్శి), కె. నాగేంద్రరావు, ఆ. బసవయ్య (సహ కార్యదర్శులు), ఎం. సుబ్బారావు (కోశాధికారి)గా ఎన్నికైనారు.

ఈ క్లబ్‌కు గౌరవ సలహాదారులుగా డా. బంధ్యాల శంకర్ ప్రారంభోత్సవం చేశారు.

మీకు కావలసిన ఇత్తడి, రాగి రేకులు, సర్కిల్సు హాట్ రోల్డుగాని కోల్డు రోల్డుగాని మరియు పాత ఇత్తడి, పాత రాగి మజూరికి ఇత్తడి, రాగిరేకులు, సర్కిల్సు తయారు చేయువారు

ఆర్. కె. అల్లాయి అండ్ మెటల్ ఇండస్ట్రీస్
46, గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు—1.

పుష్కలమైన పంటలకు ఫాక్టమ్‌ఫాస్

వరి పైరుగాని, చెఱకు పైరుగాని మరే ఇతర పైరుగాని, మీ పైర్ల కష్టసరమైన పూర్తి ఆహారాన్ని ఫాక్టమ్‌ఫాస్ అందిస్తుంది. పైర్లు, ఆరోగ్యవంతంగాను, వీర్యవంతంగాను, పెరిగి అధికోత్పత్తినిచ్చేటట్లు చేస్తుంది. ఫాక్టమ్‌ఫాస్‌తో ఎప్పుడూ పుష్కలమైన పంట.

వరి, చెఱకు పైర్లకు శిఫారసు చేయబడిన ఎరువుల మోతాదులు. ఎకరానకు కిలోగ్రాములు

	ఫాక్టమ్‌ఫాస్ 16 : 20	మ్యూరియేట్ ఆఫ్ పొటాష్	యూరియా
1 వరి:			
(ఎ) అధిక దిగుబడినిచ్చే రకాలు.	160	60	90
(బి) దేశవాళీ రకాలు.	125	25	12
2 చెఱకు:			
(ఎ) ఎక్‌సాలి (10 నెలల పంట)	170	40	190
(బి) అడ్‌సాలి (18 నెలల పంట)	280	60	318

FACT

ఫాక్ట్ కర్షక బంధు

ది ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్‌కూర్ లిమిటెడ్,
ఉద్యోగమండల్—కేరళ

ఆంధ్రప్రదేశ్ ఏరియా ఆఫీసు: షాపూర్‌వాడి, హైదరాబాద్—4.
ప్రాంతీయ కార్యాలయాలు:- నిజామాబాద్, వరంగల్, కర్నూలు, నెల్లూరు.

Series: EKM.FT.153.TL

డీలర్లు, రాయలసీమకు డిస్ట్రిబ్యూటర్లు:
మైసూరు ఫెర్టిలైజర్ కంపెనీ

రవాణా వ్యాపారంలో మంచి లాభాలు గడించాలంటే మీకు 'మంచి లాభాలు తెచ్చే బండి' అవసరం!

7½ టన్నర్ ఫోర్గో



ప్రీమియర్ ఆటోమొబైల్స్ వారిచే తయారుచేయబడినది. టివియస్‌వారి పూర్తి సర్వీసు సౌకర్యం వుంటుందికూడా. పూర్తిగా, నూతనంగా డిజైను చేయబడినది. ఇంకా పటిష్టంగా తయారుచేయబడినది అయిన ఫోర్గో మంచి లాభాలు తెచ్చేబండి. ఇది నిర్వాహక ఖర్చుల్ని, ఇతర వ్యయాల్ని తగ్గించివేస్తుంది. అంటే నికర లాభంలో ఎంతో తేడా కనబడుతుందన్నమాట!

దీని GVW 26,000 పౌండ్లు. ఇది 7½ టన్నుల పరుకుల్ని సులభంగా రవాణా చేయగలదు. కారణం- దీనిలో ఎప్పటికీ అలసిపోనటువంటి 120 గుర్రాల శక్తివుంది. మీకు కావలసినంత సేవు, అవసరమయినన్నిసార్లు యిది మీకు సేవచేయగలదు.

చూడండి! ఈ 'మంచి లాభాలు తెచ్చేబండి' ఫోర్గోతో మీ లాభాలు రోజురోజుకీ ఎదగడం చూడండి!

గొప్ప శక్తివంతమైన 120 BHP డీజిల్ ఇంజన్. మెరుగైన హెవీడ్యూటీ-ఫుల్ ఫ్లోటింగ్ హైపాయిడ్ డ్రైవ్ రేర్ ఏక్సిల్. దృఢమైన సస్పెన్షన్. మేలైన, శ్రేష్ఠమైన స్ప్రింగులు సీట్‌బాక్స్.

ప్రతి ఒక్క ఫోర్గోతో మీకు టివియస్‌వారి పూర్తి సర్వీసు సౌకర్యాలు కూడా లభిస్తాయి!

సులభమైన పద్ధతిలో సొమ్ము, ఇన్సూరెన్స్, బాడీ బిల్డింగ్, సరసమైన ధరలలో విడిభాగాలు, టైరు రీట్రెడింగ్, అరిగిపోయిన విడిభాగాల రీకండిషనింగ్, శీఘ్రమైన నమ్మకమైన సర్వీసు సౌకర్యాలు లభిస్తాయి.

టి.వి. సుందరం అయ్యంగార్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్

ముంబై - కలకత్తా - తిరువనంతపురం - పాలక్కాడ్ - కోయంబత్తూరు - సేలం - విశాఖపట్నం - పట్నాకరం.

సేల్స్ డీలర్స్—కేరళ: పి. పి. ఆటోమొబైల్స్ లిమిటెడ్, ఎర్నాకుళం.
ది కిలిస్ ఆటోమొబైల్స్, క్విలన్.
పాండిచ్చేరి: మనోరంజన్ గంగూలీ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పాండిచ్చేరి.

సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్

మధురై - తంజావూరు - శివగంగై - విరుదునగర్.
సేల్స్ డీలర్స్: ఆంధ్రప్రదేశ్: బాలన్ ఆటో ఎంటర్‌ప్రైజెస్, విజయవాడ.
మసూర్ ఆటోమొబైల్స్, గుంటూరు. శ్రీ రమణారెడ్డి, కడప.
డి.ఎస్ ఆటోమొబైల్స్, నెల్లూరు. గుప్త ఆటోసర్వీసు, అనంతపూర్.
మైసూరు: పి.వి. నజీ అండ్ కంపెనీ, మంగళూరు.
శ్రీ వెంకటేశ్వర ఆటోమొబైల్స్, హొసూరు.

TVS-61

కొత్త కాంగ్రెసు, ప్రజాస్వామిక ఫ్రంట్ లకు వ్యతిరేకంగా కృషి

మార్క్సిస్టుపార్టీ వైఖరిపై సుందరయ్య ప్రకటన: 80 లేక 100 లోక్‌సభా స్థానాలకు పోటీ

న్యూఢిల్లీ, జనవరి 24: లోక్‌సభకు జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో మార్క్సిస్టు పార్టీ గాని, దాని మిత్ర పక్షాలు గాని, ప్రజాస్వామిక వాదులైన ఇండిపెండెంట్లు గాని పోటీచేయని నియోజకవర్గాలలో జనసంఘం శివసేన, స్వతంత్ర పార్టీల అభ్యర్థుల వోటమికి కృషి చేయవలసిందిగా మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలను ఆదేశించడం జరిగిందని, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడిక్కడ పత్రికా విలేకరులతో ఏకాట్లాడుతూ చెప్పారు.

"ఇండికేట్ లేదా సిండికేట్ కూటముల అభ్యర్థులపుడ్డ పోటీజరిగే నియోజకవర్గాలలో, మార్క్సిస్టు కార్యకర్తలు వారిద్దరి మధ్య ఏవరినో ఒకరిని ఎన్నుకునే ప్రసక్తి లేదు కనుక వారిలో ఒకరి కోసం శక్తిని వృధా చేయనలదని, పార్టీ వోటర్లను కోరవలసిందిగా కార్యకర్తలను ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు.

ప్రత్యేక పరిస్థితి ఏదయినా ఏర్పడితే, దానిని పోలిట్‌బ్యూరోకు నివేదించి, దాని ఆదేశం కోరనలసి ఉంటుందని ఆయన అన్నారు.

లోకసభకు మార్క్సిస్టు పార్టి 80 నుంచి వంద స్థానాల వరకు పోటీ చేయగలదని, శ్రీ సుందరయ్య తెలిపారు. ప్రజలలో పార్టి స్థానాన్ని విస్తరించు జేయడమే ఈ ఎన్నికలలో పార్టీ లక్ష్యమని ఆయన వివరించారు.

మార్క్సిస్టు పార్టీకి సంస్థా కాంగ్రెస్‌తో రహస్య ఒప్పందం వున్నదనడం "అబద్ధపు ప్రచారం మాత్రమే పని ఆయన అన్నారు.

త్రివేంద్రం నియోజకవర్గంలో శ్రీ కృష్ణ మీనన్‌ను తమ పార్టీ బలపరుస్తుందని శ్రీ సుందరయ్య చెప్పారు.

సిండికేట్, జనసంఘం కూటమి మెజారిటీ సంపాదించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే తక్షణ ప్రమాదం లేదని, శ్రీ సుందరయ్య తెలిపారు.

సిండికేట్— జనసంఘం —స్వతంత్ర కూటమి, ఇండికేట్ కూటమి కూడా అభివృద్ధి నిరోధకమైనవేనని మార్క్సిస్టు పార్టీ భావిస్తున్నదని, ఆయన అన్నారు. ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవచించే విధానాలే సమయా, సిండికేట్— జనసంఘం — స్వతంత్ర పార్టీల కూటమి యొక్క "అభివృద్ధి నిరోధక భూస్వాములు, బూర్జువాలు, గుత్తాధిపతులు అనుకూల విధానాలనే అనుసరిస్తున్నదని, ఆయన వ్యాఖ్యానించారు.

అందువల్లనే ఆ కూటముల నుంచివిడిపోయి మార్క్సిస్టు పార్టీతో చేతులు కలపవలసిందని విజయవాడ ప్రత్యామ్నాయ సంఘటన నిర్మించవలసిందని మితవాద కమ్యూనిస్టు పార్టీ, ఎస్. ఎస్. పి. యితర సోషలిస్టు పార్టీలు వర్గాలను మార్క్సిస్టు పార్టీ కోరుతున్నదని శ్రీ సుందరయ్య అన్నారు.

విదేశాల ప్రభులకు జనాభిప్రాయ పశ్చిమ బెంగాల్‌లో శాసన సభకు ఎన్నికలు మోసపూరితంగా జరగకుండా వుంటే మార్క్సిస్టు పార్టీ ధాని మిత్ర పక్షాలు సుభ్రపడవైన మెజారిటీ సంపాదించుకొనగలవని ఆశిస్తున్నామని ఆయన తెలిపారు.

మార్క్సిస్టు పార్టీ అఖిల భారత పార్టీ ఆయినందున, సిండికేట్ కూటమితోగాని, ఇండికేట్ కూటమితోగాని స్థానిక సర్దుబాట్లు కుదుర్చుకొనడానికి విముఖంగా వున్నదని, ఆయన చెప్పారు.

—:o:—

బంగ్లా కాంగ్రెస్‌తో పొత్తు లేదు

కొత్త కాంగ్రెస్ స్పష్టీకరణ

కలకత్తా, జనవరి 24: తమపార్టీ,బంగ్లా కాంగ్రెసుతో ఎన్నికల పొత్తుపై చర్చించే అవకాశాలు ఇక లేవని రాష్ట్ర కొత్తకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విజయ్‌సింగ్‌నహార్ నిన్నరాత్రి యిక్కడ చెప్పారు.

కాని సీట్ల సర్దుబాట్లకు యింకా అవకాశాలుకలవని తాను భావిస్తున్నానన్నారు.

బంగ్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్‌ధారా పత్రికలవారితో మాట్లాడుతూ కొత్తకాంగ్రెసుతో తాము చర్చలు తిరిగి ప్రారంభించాలని మూడవపక్షంవారు చెబుతున్నారని కొత్తకాంగ్రెసు నుంచి ఏదైనా ప్రతిపాదన వస్తే దానిపై పరిశీలించగలమని కాని ఇంతవరకు ఎలాంటి ప్రతిపాదన రాలేదని ఆయన తెలిపారు.

పి. ఎస్. పి. పోటి

పశ్చిమబెంగాల్‌లో పి. ఎస్. పి. 30 అసెంబ్లీ స్థానాలకు, నాలుగు లోకసభ స్థానాలకు పోటి చేస్తున్నది.

తాము యితర జాతీయ ప్రజాస్వామ్య పార్టీలతోను, సోషలిస్టు పార్టీలతోను సర్దుబాట్లు చేసుకుంటామని పి. ఎస్. పి.సంయుక్త కార్యదర్శి శ్రీ డి. డి. మజుందార్ చెప్పారు.

ఈసారి ఎన్నికలలో తమ ఫ్రంట్‌కు పూర్తి మెజారిటీ రాగలదని మార్క్సిస్టు పార్టీ సాయకులు శ్రీ జ్యోతిబాసు, శ్రీ ప్రమోద్‌దాస్ గుప్తాలు పత్రికా గోష్ఠిలో చెప్పారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. By S. NageswaraRao at the Andhra Patrika Press, Gandhi nagar, Vijayawada – 3 Editor: S. Sambu Prasad Phone: Vijayawada 5667 & 5226

72 లోగా మొత్తం బంజర్లు పంపిణీ

డి. ఎం. కె. ప్రభుత్వ పథకం కరుణానిధి ప్రకటన

మద్రాసు, జనవరి 24 : భూములు లేని వారికి 1972 చివరిలోగా అన్ని పరంబోకు భూములను, అడవి భూములను పంచిపెట్టాలని డి. ఎం. కె. ప్రభుత్వం ఒక పథకాన్ని సిద్ధం చేసి పెట్టిందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న ప్రకటించారు.

శ్రీ కరుణానిధి నేడు ఒక ప్రకటన చేస్తూ డి. ఎం. కె. పార్టి ముఖ్యంగా పేదల శ్రేయస్సునే కోరుతున్నదని అన్నారు. కాంగ్రెసు పార్టీ 20 సంవత్సరాల పాలనలో ఐ లక్షా 94 వేలమందికి పట్టాలు యిస్తగా, డి. ఎం. కె. పార్టీ తన నాలుగు సంవత్సరాల పరిపాలనలో సుమారు 2 లక్షల 50 వేల పట్టాలు పంచిపెట్టిందని ఆయన పేర్కొన్నారు.

పట్టాల పంపిణీలో ఏవైనా తప్పులు ఉంటే తాము వెంటనే వాటిని సరిదిద్దగలమని ఆయన హామీ యిచ్చారు.

భూమిలేని తమ పార్టీ ఎం. ఎల్. ఎ. ల పదిమందికి భూములు యిచ్చామన్న ఆరోపణ వచ్చినదని, అందుచేత ఆ భూములను తిరిగి యిచ్చివేయవలసిందిగా తాము అడిగినామని, తన ఆదేశాన్ని వారు పాటించారని శ్రీ కరుణానిధి చెప్పారు. భూముల పట్టాలను తిరిగి ఇవ్వని పరిస్థితిలో విపక్షంలో ఆ పట్టాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకోగలదని ఆయన తెలిపారు.

కాంగ్రెసు ప్రభుత్వ హయాములో పంచిన భూములు సంపాదించుకున్నారని కాని ఇప్పుడు వారు డి. ఎం. కె. పై ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు.

తమ భూముల పంపిణీ పథకంవల్ల లక్షలాది పేద ప్రజలకు భూములు లభించినవని, ఈ సత్యాన్ని కాంగ్రెసుపార్టీ ఎట్టి ప్రచారం ద్వారాను మరుగుపరచలేదని అన్నారు.

సంవత్సరాల్లైన కాంగ్రెసువారులు అనేక మంది 1949లో చేసిన కానూనం ద్వారా వేలాది ఎకరాలు దత్తం . చేసుకున్నారని రాజకీయ బాధితులు పేరుతో తలకు 10 ఎకరాల చొప్పున ఇచ్చారని, వారు ఆ తర్వాత ఆ భూములను అమ్ముకుని డబ్బు సంపాదించుకున్నారని కరుణానిధి తెలిపారు.

సాంఘిక కార్యకర్తలని పేరుపెట్టి లోగడ కాంగ్రెసుప్రభుత్వం 500 మందికి 150, భైభవ రూపాయల జీతంతో ఉద్యోగాలు యిచ్చినదని, మూడు ఎకరాలు తైలు 200 ఉన్నారన్న సాకుతో ఆరు వేలమందికి నెలకు 50 రూపాయలు చొప్పున భృతి యివ్వాలని కాంగ్రెసుప్రభుత్వం నిర్ణయించినదనుచు ప్రభుత్వ భజానాకు సుమారు 36 లక్షల రూపాయలు భర్చవుతున్నదని ఆయన చెప్పారు.

ఆంధ్రదేశ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈనెల 16వ తేదీన ఎయిర్ ఫోర్స్ ఎకాడెమి ప్రథమదశకు ప్రారంభోత్సవం జరిపారు.

ఇందిరా గాంధి అయిదేళ్ల పాలనలో ముఖ్యసంఘటనలు

న్యూఢిల్లీ, జనవరి 24 : శ్రీమతి ఇందిరా గాంధి ప్రధాన మంత్రి పదవిలోకి వచ్చి నేటికి అయిదు సంవత్సరాలు పూర్తి అయినవి.

శ్రీమతి గాంధి ప్రధాన మంత్రిగా వుంటూ పార్లమెంటు ఎన్నికలను ఎదుర్కొనడం ఇది రెండవసారి.

1966 జనవరి 24 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన కొన్ని ముఖ్య సంఘటనలు ఈ క్రింది పేర్కొనబడినవి.

పాత పంజాబ్ రాష్ట్రాన్ని పంజాబ్, హర్యానా రాష్ట్రాలుగాను, చండీఘర్ కేంద్ర పాలిత ప్రాంతంగాను విభజించారు.

చండీఘర్‌ను, పొరుగున్నవి 110 గ్రామాలను పంజాబ్‌కు ఇచ్చారు. కొత్త రాజధాని నిర్మించుకొనడానికి హర్యానాకు 20 కోట్ల రూపాయలు ఇచ్చారు.

1970 లో అస్సామ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ ఫలితంగా మేఘాలయ రాష్ట్రం ఏర్పాటు చేయబడింది.

1967 లో గోవా, దయ్యూ, డామన్ లలో జనవాక్య సేకరణ జరిగింది. దీని ఫలితంగా సుహారాష్ట్ర, మైసూరుల మధ్య గల వివాదం పరిష్కారమై గోవా కేంద్ర పాలిత రాష్ట్రం చేయబడింది.

1969 లో దేశంలోని 14 పెద్ద బ్యాంకులు జాతీయం చేయబడినవి. 24,398 కోట్ల రూపాయల పెట్టుబడులు గల నాల్గవ ప్రణాళిక పార్లమెంటుకు సమర్పించబడింది.

1970 ఫిబ్రవరిలో బ్యాంకుల జాతీయకరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు తోసివేసింది. ఆ వెంటనే ప్రభుత్వం బ్యాంకులను తిరిగి జాతీయం చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది. ఆ మీదట పార్లమెంటు ఆర్డినెన్స్‌స్థానంలో కొత్త చట్టాన్ని రూపొందించింది.

1970 జనవరిలో గుత్తపెట్టుబడులు, అక్రమ వ్యాపార నిరోధక చట్టంపార్లమెంటుచే ఆమోదించబడింది.

రాజ భరణాలను రద్దు చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది. కాని సుప్రీం కోర్టు అంగీకరించలేదు.

విశాఖపట్నం, హైదరాబాదు, సేలంలలోఉక్కు కర్మాగారాలు స్థాపించాలని 1970 లో నిర్ణయించబడింది.

పారిశ్రామిక లైసెన్సుల విధానాన్ని పునర్వ్యవస్థీకరించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల విషయంలో లైసెన్సులను సులభతరంగా ఇవ్వడానికి ప్రభుత్వం ఉద్దేశించింది.

1980 నాటికి 2700 మెగావాట్ల అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావాలన్న దీర్ఘకాల కార్యక్రమం ఆమోదించబడింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి లుసాకాలో జరిగిన వింధ్య రాజ్యాధి, తటస్థ శిఖరాగ్ర సభకు సభ్యరాజ్యసమితి రజతోత్సవాలకు హాజరైనారు.

—:o:—

రిపబ్లిక్ దినోత్సవంలో ఆయా రాష్ట్రాల సాంస్కృతిక ప్రదర్శనలు

న్యూఢిల్లీ, జనవరి 24: విజ్ఞ ఇక్కడ జాతీయ స్టేడియంలో 26వ తేదీ రిపబ్లిక్ దినోత్సవంలో సాంస్కృతికప్రదర్శనలు యిచ్చే ఉత్సవంలో పాల్గొనవచ్చిన ఆయా రాష్ట్రాల సాంస్కృతిక బృందాలు పత్రికా ప్రతినిధుల సమక్షంలో తమ తమ ప్రదర్శనలు చూపించారు.

ఈ ప్రదర్శనలు 3 గంటల పేపు జరిగాయి. భూటాన్ నుంచి వచ్చిన "డోలు బృందం నృత్యం మొదలు వెనుక ఆంధ్ర ప్రదేశ్‌వారి మధుర జానపదుల నృత్యం వచ్చింది. ఆ తర్వాత అస్సాం, మీజోరం మొదలైన బృందాలు ప్రదర్శించాయి.

నాగాలాండ్‌కూడా కుకీనృత్యంతో యీ ఉత్సవాలలో పాల్గొంటున్నది.

నేతాజీ బోస్ దేశసేవ ప్రశస్తి

ప్రముఖుల వివరణ

విజయవాడ, జనవరి 24 : దేశ గౌరవాన్ని, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి భారతీయులు ఎన్ని త్యాగాలైనా చేయగలరని, అయితే నాటి పరిస్థితి నాయకులు లభించాలనీ నేతాజీ సుభాస్ చంద్రబోస్ బ్రన్నిహిత బృందపు సేవక్ లతీఫ్ పాషా నిన్న ఇక్కడ అన్నారు.

బ్రిటిష్ వారిపై భారత జాతీయ సైన్యాన్ని నడిపిన నేతాజీ సుభాస్ చంద్రబోస్ భారతీయులకు అలాంటి నాయకత్వాన్ని సమకూర్చారని కూడా శ్రీ పఠాణీ నిన్న ఇక్కడ కొత్త పేటలో నేతాజీ సేవాలయం ఆవిష్కారం నేతాజీ జయంతి సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తెల్పారు.

మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ రుగ్గిరాల బలరామకృష్ణయ్య సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వి. ఎల్. మందరరావు నేతాజీ లక్ష్యాలను వివరించారు.

పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో కూడా సభ జరిగింది. పట్టణ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. రాఘవరావు నాయుడు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు శిరిపురపు కోటేశ్వరరావు, కోట సుబ్రహ్మణ్యం, పందిరాజు శివరాము కృష్ణయ్య, జి. వెంకట సుబ్బారావు ప్రభృతులు నేతాజీ జీవిత విశేషాలను, త్యాగశీలతను వివరించారు. శ్రీ బి. దుర్గారావు వందన సమర్పణ చేశారు.

బందరులో

బందరు పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యంలో జరిగిన సభకు శ్రీ తంగిరాల వీరరాఘవరావు అధ్యక్షత వహించారు. శ్రీ నాయుడు నాగేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీయుతులు వి. నారాయణస్వామి, సి. గోపాలకృష్ణయ్య, ఎస్. శ్రీ ధరం ప్రసంగించారు. శ్రీ డి. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

తిరువేంద్రంలో

తిరువేంద్రం, జనవరి 24 : సాంఘిక, ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకే సుభాస్ చంద్రబోస్ తమ జీవితాన్ని ధారపోశారని, ఆ లక్ష్యాన్ని సాధించేందుకు మాజీ జ. ఎన్. ఎ. సిబ్బందిని దేశంలో ఒక ఉద్యమాన్ని తీసుకురావాలని కేరళ ఆరోగ్య మంత్రి శ్రీ ఎన్. కె. బాలకృష్ణన్ విజ్ఞప్తి చేశారు.

నేతాజీ సుభాస్ చంద్రబోస్ 75 వ జన్మదినోత్సవ సందర్భంగా జరిగిన ఒక సభలో ఆయన ప్రసంగించారు.

కలకత్తాలో

కలకత్తా, జనవరి 24 : అల్బర్ట్ అన్నా తమిళ సంఘం నిన్న ఇక్కడ నేతాజీ జయంతి జరుపుకున్నది. సంఘం అధ్యక్షుడు శ్రీ పి. రాజుభద్రన్ అధ్యక్షత వహించారు.

—:o:—

సమితి ఛత్రత్వానికి భూటాన్ దరఖాస్తు: 'కండలి' సభల చర్చలు

సమితి, న్యూయార్క్, జనవరి 24 : సమితిలో సభ్యత్వాన్ని కోరుతూ భూటాన్ పెట్టుకున్న దరఖాస్తుపై భద్రతా మండలి సభ్యులు మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయి.

సమితిలో కొత్త సభ్యులకు చోటు యివ్వమని భద్రతా మండలి సిఫార్సు చేయుట మనేది సంప్రదాయం. భూటాన్‌కు సమితిలో సభ్యత్వం లభించగలదో లేదనుకుంటున్నారు. భద్రతా మండలిలో సభ్యుల నిర్ణాయక సంఘం ఒకటి వున్నది. దీని చర్చించి సమితి భద్రతా మండలి ద్వారా భూటాన్ పేరును పూర్తిచేయవలసి వున్నది. కాని యీ సభ్యత్వనిర్ణయసంఘం యీ మధ్య కాలంలో అసలు సమావేశమే లేదు. కాని అమెరికా యీ సభ్యత్వ సంఘం ఎదుట భూటాన్ దరఖాస్తు పెట్టాలన్న ప్రయత్నం చేస్తున్నది. భూటాన్ దరఖాస్తును భారత్ వ్యతిరేకించింది.

జైపూర్, జనవరి 24 : రాజస్థాన్‌లో మార్క్సిస్టుపార్టీ నాలుగు లోకసభ స్థానాలలో పోటీ చేస్తున్నది.

కేరళలో సంస్థా కాంగ్రెసు ఫ్రంట్ బలపడే సూచన

సోషలిస్టు ఫ్రంట్ అవతరణకు అవకాశాలు

కోజికోడ్, జనవరి 24 : కేరళలో కొత్త కాంగ్రెసు వ్యతిరేక సంఘటనలో ప్రస్తుతం నాలుగు పార్టీలు వున్నవి. మార్క్సిస్టుల ఫ్రంటులోని కొన్ని సోషలిస్టు పార్టీలు బయటకు రానున్న దృష్ట్యా ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్ విస్తృతం కాగల అవకాశాలు కలవని సంస్థా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. శంకరనారాయణ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్ త్వరలో సమగ్రమైన చర్చలు జరుపనున్నదని ఆయన తెలిపారు.

తమ ఫ్రంటులో ఇండియన్ సోషలిస్టు పార్టీ, కేరళ సోషలిస్టు పార్టీ, కర్షక తోటిలాళి పార్టీలు చేరవచ్చునని చెప్పారు.

కేరళలో మార్క్సిస్టు పార్టీ స్వంతంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్న ఫలితంగా కె. ఎస్. పి., కె. టి. పి. లు అధ్యర్థులను నిలబెట్టి దలవినట్లు ప్రకటించాయి.

సంస్థా కాంగ్రెసు ఎనిమిది లోకసభ స్థానాలలో పోటీ చేస్తున్నది.

కొత్త కాంగ్రెస్, సి. పి. ఐ. ఫ్రంట్ కేటాయించిన ఏడాడు స్థానాలు తీసుకొనడానికి కేరళ కాంగ్రెసు ఆమోదించింది. అయినా తమ పార్టీ ఈ ఫ్రంట్‌లో భాగస్వామిగా వుండదని కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. ఎమ్ జార్జి చెప్పారు.

సోషలిస్టు ఫ్రంట్

ఎస్. ఎస్. పి., కె. ఎస్. పి, కె. టి.పి., ఐ. ఎస్. పి., సి. ఆర్. పి. లలో కంపి సోషలిస్టు ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తామని కేరళ సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జార్జ్ మంజరన్ నిన్న ప్రకటించారు.

కృష్ణమీనన్ సీటు

శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు సి. పి. ఐ, కొత్త కాంగ్రెసు ఫ్రంటు తెల్లచేరి సీటు కేటాయించడంలో రాజకీయోద్దేశాలు కలవని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ఏదో గందరగోళాన్ని సృష్టించాలన్న ఉద్దేశంతో, శ్రీ మీనన్‌ను నిజంగా గెలిపించే ఉద్దేశం వారికి లేదని ఆయన చెప్పారు.

సి. పి. ఐ., కొత్త కాంగ్రెసు ఫ్రంట్ మద్దతుతో శ్రీ మీనన్ పోటీ చేస్తే తమ పార్టీ వ్యతిరేకించగలదని నంబూద్రిపాద్ స్పష్టం చేశారు.

ద. ఆఫ్రికాకు ఆయుధాల సరఫరా : జాంబియా అధ్యక్షుని వ్యాఖ్య

లూసాకా, జనవరి 24 : దక్షిణాఫ్రికాకు ఆయుధాలు సమ్మయి చేయరాదని కామన్వెల్త్ దేశాల అధ్యక్షులు కోరివచ్చుటకే ఆ మాటన. లోసంయిని బ్రిటన్ ఆయుధాలు అమ్మివట్లయితే రాగల పరిణామాలపై యిప్పుడు ఆలోచించవలసిన కూడా ఏర్పాటుపాలం కలుగుతున్నది అని జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా అన్నారు.

కామన్వెల్త్ నిర్ణయం ప్రభావం వలన ఎడ్వర్డ్‌హీత్ ఆయుధాల అమ్మకం నిర్ణయం కొంత ఆలస్యంకాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాముడు: అంటే పానకాలూ నువ్వుకూడా ఈ పావంలోనే ప్రజిక అంటావా?

పానకాలు: ఒలే నిప్పుపాత్రా! ఒకసారి దొంగిలించినా, పదిసార్లు దొంగిలించినా దొంగదొంగే! ఒకరిని చంపినా పదిమందిని చంపినా ఖూనీలోళ్లే! నూడూ నువ్వు దార్లు కొట్టు— నోర్లు కొట్టు భగవద్గీత స్వధర్మం కోసం ఏదైనా చెయ్యమన్నది. కిడ్డ సుఖం నీ ధర్మం...

ఈ విచిత మిత్రులను 'దోహా' చిత్రంలో చూడండి

భారతానికు ఫ్రాన్సు బహుమతి

21.29 కోట్ల రూపాయలు

న్యూఢిల్లీ, జనవరి 24 : 1970—71 సంవత్సరంలో భారత దేశానికి ఫ్రాన్సు యిచ్చే ఋణం రూపాయలలో 21.29 కోట్లు దాకా వుంటుంది. ఈ మేరకు నిన్న పారిస్‌లో ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

ఫ్రాంకులలో యీ ఋణం మొత్తం 157.7 మిలియన్‌లు వుంటుంది. ఈ అప్పులో 75 మిలియన్ ఫ్రాంకులు ఆర్థిక ప్రాజెక్టుల నిమిత్తం వినియోగించుతారు. 55 మిలియన్ ఫ్రాంకులు చిన్న పరికరాలు, ఉక్కు, రసాయనిక ద్రవ్యాలు కొనేటందుకు వినియోగమవుతాయి. 21 మిలియన్ ఫ్రాంకులు ఋణ నిముక్తికై వినియోగిస్తారు. ఈ ఋణంలో సగం తక్కువ వడ్డీరేటుకు ఫ్రాన్సు యిస్తుంది.

"ఒక్కక్కప్పుడు పని వత్తిడి జాస్తీ అయ్యి విపరీతంగా తలనొప్పి వస్తోంది"

అంటారు బొంబాయిలో ఆఫీసరు విపిన్‌జైన్

తలనొప్పా? సత్వర నివారణకు అనాసిన్ తీసుకోండి

బలీయమైనది పెద్దల కొరకు— సురక్షితమైనది పిల్లల కొరకు

అనాసిన్ బలీయమైనది—ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు విపారసు చేసే బార్డా నివారక పదార్థాలు ఎక్కువగా కలిగి వున్నది. అనాసిన్ సురక్షితమైనది—ఇది డాక్టరు ఇచ్చే ప్రిస్క్రిప్షన్‌లాంటి మందులు కలయిక. అనాసిన్—తలనొప్పి, జలుబులు, ఫ్లూ, నీరుంపొప్పి, వంటి నొప్పి, కండరాల నొప్పులకు, తీసుకోండి.

బలీయమై, సురక్షితమైన

అనాసిన్

భారత దేశంలో అధిక జనాదరణ పొందిన బాధానివారిణి

4 విధాలుగా పనిచేస్తుంది

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

పంపు సామర్థ్యవంతమైనదిగా, లాభదాయకమైనదిగా పరీక్షించే దెట్లా?

కిర్లోస్కర్ 'కెడి' మోనోబ్లాక్ పంపు



ఖర్చులలో ఆదామూలంగా, కిర్లోస్కర్ 'కెడి' పంపు కొనటానికి అయిన ఖర్చు త్వరలోనే కలిసివస్తుంది. అప్పు తీర్చగల స్థోమత చేకూరుతుంది.

సరళమైన డిజైను. మేలైన పనితనం. దృఢమైన కుదిమట్టపు నిర్మాణం వంటి విశేష లక్షణాల వల్ల, కిర్లోస్కర్ 'కెడి' పంపులు మిక్కిలి సామర్థ్యవంతమైనవేగాక, హెచ్చుగా నీటిని సరఫరా చేయ గలవు.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, ఉద్యోగ్ భవన్, తిలక్ రోడ్, పూనా 2

STUSA 735

ఇతర వివరములకు వ్రాయండి: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 7/3, నట్టులాన్ రోడ్, మద్రాస్—2

మెస్సర్స్ స్టారీ & కంపెనీ లిమిటెడ్, డేర్ హౌస్, మద్రాస్ – 1

కంబోడియాకు ఆయుధాల సరఫరా

నాంపెన్‌పై కమ్యూనిస్టు దాడి తరుణంలో అమెరికా హటాహటీ సహాయం

సైగాన్, జనవరి 24: అమెరికా కంబోడియా రాజధానికి అత్యవసరంగా నిన్న కొన్ని యుద్ధ పరికరాలు పంపించింది మొన్నటి కమ్యూనిస్టు దాడులలో చితికిపోయిన నాంపెన్ విమానాశ్రయాన్ని మరో కమ్యూనిస్టు దాడి నుంచి రక్షించే ఉద్దేశ్యంతోనే అమెరికా హటాహటీ యీ ఆయుధ సహాయాన్ని అందజేసినట్లు తెలుస్తోంది.

అమెరికా ఆయుధాలు, మందుగుండు, విడిభాగాలు, ముళ్ళతీగెలు, ఇసుకబస్తాలు మొదలైన రక్షణ వస్తు పరికరాలున్నీ విమానాల మీద నాంపెన్‌కు తరలించింది.

కంబోడియాకు సైనిక సహాయం చేయగలనని అమెరికా లోగడ ఒక ఒప్పందం ద్వారా చేసిన హామీకి అనుగుణంగానే యీ ఆయుధ పరికరాదుల సరఫరా జరుగుతున్నది అని సైగాన్‌లోని అమెరికన్ సైనిక ప్రతినిధి చెప్పారు.

శుక్రవారం తెల్లవారుజామున కంబోడియా రాజధానిపై కమ్యూనిస్టులు లక్ష్యాత్మకంగా దాడి చేసి మొత్తం విమాన బలాన్ని ధ్వంసం చేశారు. అయితే విమానాలు దిగటానికి ఉపయోగించే కాంక్రీటుబాట మాత్రం దెబ్బతిన లేదు. అనేక భవనాలు, కిట్టడాలు కూలిపోయాయి. నాంపెన్ విమానాశ్రయంలో ప్రస్తుతం అమెరికన్ సరకుల విమానం తప్ప మరేది దిగటం లేదు.

ఇది యిలా వుండగా, కంబోడియా సైన్యాలు నగరాన్ని గట్టి కాపలా కాస్తున్నాయి అని, కమ్యూనిస్టు దాడులు ఏ క్షణాన జరిగినా తిప్పికొట్టడానికి సిద్ధంగా వున్నాయని కంబోడియా హైకమాండ్ ప్రకటించింది.

గుజరాత్‌లో సీట్ల బాంబు

సంస్థా కాంగ్రెసు, స్వతంత్ర పార్టీల నాయకుల చర్చలు

అహమ్మదాబాద్, జనవరి 24 : గుజరాత్‌లో ఎన్నికల సర్దుబాట్లపై సంస్థా కాంగ్రెసు స్వతంత్రపార్టీల నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయనీ, ఇవి విఫలం కాలేదనీ, గుజరాత్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎం. పటేల్ నిన్న ఇచ్చట పేర్కొన్నారు.

నిన్న ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్, సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వజుభాయ్‌షా, సంస్థా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బ్రహ్మకుమార్ భట్ శ్రీ హెచ్. ఎం. పటేల్ నిన్న ముఖ్యమంత్రి నివాస భవనంలో 20 నిముషాల పేపు సమావేశం జరిపారు.

చర్చల తరువాత శ్రీ దేశాయ్, శ్రీ పటేల్ విలేకరులతో ప్రసంగిస్తూ చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. రెండు పార్టీల మధ్య ఒప్పందం కుదరగలదని వీరు ఆశాభావం వెలిబుచ్చారు.

నిన్న స్వతంత్ర, సంస్థా కాంగ్రెసు నాయకుల సమావేశం తరువాత గుజరాత్ జనసంఘం కార్యదర్శి శ్రీ వసంత గజేంద్రగడ్కర్ కూడా ముఖ్యమంత్రితో సమావేశం జరిపి సంస్థా కాంగ్రెసు, జనసంఘంల మధ్య అవగాహనపై చర్చలు జరిపారు.

మొరాదాబాదులో చలి గాలులు: 8 మంది మృతి

యు. పి. లో పలుచోట్ల నీరు గడ్డకట్టుకు పోయే స్థాయికంటే తక్కువ ఉష్ణోగ్రత

లక్నో, జనవరి 24: గత మూడు రోజులలో మొరాదాబాద్‌లో చలిగాలుల మూలంగా ఎనిమిదిమంది వ్యక్తులు మరణించారు. ఇద్దరు వ్యక్తులు నిన్న ఒక్క రోజులోనే మరణించారు.

నిన్న మొరాదాబాద్‌లో ఉష్ణోగ్రత ఒక్క సెంటీగ్రేడ్ డిగ్రీ ఉన్నది.

బరవుతోనూ, ఆ పరిసరంలోని ఉత్తర ప్రదేశ్ వాయవ్య ప్రాంతం జిల్లాలతోనూ మొన్న శీతాకాలంలో మొదటిసారిగా జబ్బులు పడినట